# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 06-03-2024 | సంపుటి: 16 సంచిక: 350 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్ఠి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్ఠి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

**మావోయిస్ట్ సంబంధాలను తోసిపుచ్చిన హైకోర్టు నిర్దోషిగా విడుదల చేస్తూ ఆదేశాలు**



ముంబై,మార్చి5: మావోయిస్టులతో సంబంధాల కేసులో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబాకు భారీ ఊరట లభించింది. సాయి బాబాతో పాటు మరో ఐదుగురిని బాంబే హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఆయనకు విధించిన జీవిత ఖైదును రద్దు మిగతా 2లో..

## ప్రపంచ కుబేరుడిగా అమెజాన్ అధినేత



న్యూఢిల్లీ,మార్చి5: ప్రపంచంలోనే అపరకుబేరుడిగా ఉన్న ఎలాన్ మస్క్‌కు భారీ షాక్ తగిలింది. 9 నెలల కాలంలో తొలిసారి బ్లూమ్‌బెర్గ్ వరల్డ్ రిచెస్ట్ బిలియనీర్ జాబితాలో స్థానాన్ని కోల్పోయారు. టెస్లా కంపెనీ షేర్లు 7.2 శాతం కుప్పకూలిపోయింది. దీంతో.. బిలియనీర్ల లిస్టులో మిగతా 2లో..






# దేశప్రజలే నా కుటుంబం

## రాష్ట్రాలను లూటీ చేస్తున్న కుటుంబ పార్టీలు




- కుటుంబపాలనకు నేను పూర్తిగా వ్యతిరేకం
- భారత్‌ను మూడో ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతా
- సంగారెడ్డి సభలో విపక్షాలను ఏకిపారేసిన మోడీ
- అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటే
- కాళేశ్వరమే ఇందుకు ప్రబల ఉదాహరణ
- ప్రజలంతా నాకుటుంబ సభ్యులే అన్న ప్రధాని మోడీ
- వరుసగా రెండోరోజూ కాంగ్రెస్‌పై విమర్శలు
- సంగారెడ్డి వేదికగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- ముగిసిన ప్రధాని మోడీ రెండ్రోజుల పర్యటన
- హైదరాబాద్ నుంచి ఒడిషాకు వెళ్లిన మోడీ
- ఘనంగా వీడ్కోలుపలికిన గవర్నర్, సీఎం రేవంత్




సంగారెడ్డి,మార్చి5: కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అందులో భాగస్వామి అవుతోందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. అవినీతిలో బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒక్కటేనని వరుసగా రెండోరోజూ తెలంగాణ వేదికగా ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం అవినీతిపై విచారణ చేయాల్సి ఉ ఒడగా.. తొక్కిపెట్టేందుకు చూస్తోందని కాంగ్రెస్‌పై సంగానరెడ్డి వేదికగా విమర్శలు గుప్పించారు. కాళేశ్వరంలో మిగతా 2లో..

### నేటికీ మంచినీటికి నోచుకోని పదిలక్షల ఆవాసాలు

తెలంగాణలో గ్రామీణ నీటి సరఫరాకి సహకరించండి

జల్‌జీవన్ మిషన్ ద్వారా నిధులు కేటాయించాలి

ప్రధాని మోడీకి వినతిపత్రం అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి5: రెండు రోజుల తెలంగాణ పర్యటనకు విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంవాలకు సంబంధించి విజ్ఞప్తులు అందచేశారు. వాటిని సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఇంటింటికీ మిగతా 2లో..

### గొర్రెలు, చేపల పంపిణీ పథకాల్లో అక్రమాలపై

# సీఎం సీరియస్

## విజిలెన్స్ విచారణకు సీఎం ఆదేశం

విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కు బాధ్యతలు

ప్రాథమిక నివేదిక ఆధారంగా ఏసీబీకి ఇవ్వాలని ఆదేశాలు

ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ప్రోత్సాహకం చెల్లింపు

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నియామకాలకు వెయిటేజీ





హైదరాబాద్,మార్చి5: గొర్రెలు, చేపల పంపిణీ పథకాల్లో జరిగిన లావాదేవీలపై సమగ్రంగా విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకాలు ప్రారంభించినప్పటి నుంచీ ఇప్పటివరకు లబ్ధిదారుల ఎంపిక మొదలు గొర్రెల కొనుగోలు, పంపిణీ జరిగిన తీరుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని చెప్పారు. విజిలెన్స్ ఇచ్చే ప్రాథమిక నివేదికలో ఏమైనా అవినీతి, అవకతవకలను గుర్తిస్తే వెంటనే ఈ వివరాలను ఏసీబీకి అప్పగించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈరోజు సచివాలయంలో పశు సంవర్ధక శాఖ, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ మిగతా 12లో..

### కాంగ్రెస్ పాలన రోజు రోజుకూ

# దిగజారి పోతోంది

వంద రోజులన్నా కాకముందే ప్రజా వ్యతిరేకత

గ్యారంటీల పేరుతో ప్రజలకు లేనిపోని ఆశలు

అబద్దాలకు బెదిరింపులకు దిగి తప్పించుకుంది

ఎన్నికలకు ముందు ప్రత్యర్థుల దుష్ప్రచారాలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శలు

**మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ నేతలతో సమీక్షా**



రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రోజు రోజుకూ దిగజారి పోతోందని, ప్రభుత్వం ఏర్పాటయ్యి వంద రోజులన్నా కాకముందే ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకుంటున్నదని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అధికారమే పరమావధిగా ఎన్నికలకు ముందు అలవిగాని హామీలిచ్చి, గ్యారంటీల పేరుతో ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అనంతరం మాట మార్చిందన్నారు. తాము సమయం తో సహా ప్రకటించి, ప్రమాణపూర్వకంగా ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చాలని ప్రజలు అడుగుతుంటే.. సమాధాన మివ్వడం చేతకాక నాలిక మడతేసి అబద్దాలకు బెదిరింపులకు దిగి తప్పించుకుంటున్నదన్నారు. మంగళవారం తెలంగాణ భవన్లో మహబూబ్ నగర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గాల ముఖ్యనేతలతో కేసీఆర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ గారు మాట్లాడుతూ%ొా% ఎన్నికలకు ముందు ప్రత్యర్థుల దుష్ప్రచారాలకు ప్రభావితమై తమకు మంచిచేసే బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజల ఇట్లా మిగతా స్టేట్ రౌండప్ లో

### బిజెపిలో మల్కాజిగిరి

# సీటు చిచ్చు

**ఎందరో ఆశలను తుంచేశారని వ్యాఖ్యలు**
**భవిష్యత్ కార్యాచరణ తెలియచేస్తానన్న మురళీధర్ రావు**

హైదరాబాద్,మార్చి5: మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థిగా మాజీమంత్రి ఈటెల రాజేందర్ ఎంపికలో బీజేపి అధిష్ఠానం అవలంబించిన తీరుపై పార్టీలో చిచ్చు రేగుతోంది. అలాగే పార్టీలో చేరిన వెంటనే ఎంపి సీట్లు కేటాయించడంపైనా అసంతృప్తి వెల్లడవుతోంది. ముఖ్యంగా మల్కాజిగిరి సీటుపై మురళీధర్‌రావు అనుచరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈటలకు టికెట్ కేటాయించినట్లు ప్రకటన వెలువడిన తర్వాత మురళీధర్‌రావు ఓ ట్వీట్ చేయడంతో

మిగతా 12లో..

### కాళేశ్వరంపై కేసీఆర్‌ను

# బద్నాంచేసే కుట్ర

పిల్లర్లు కుంగితే రిపేరుచేసి నీళ్ళివ్వవచ్చు కదా

బతుకమ్మ చీరలకు ఎందుకు ఆర్డర్ ఇవ్వడంలేదు

బిఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ విమర్శలు

రాజన్న సిరిసిల్ల,మార్చి5: మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బాధపడవద్దని.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ విలువ ప్రజలందరికీ తెలిసిందని చెప్పారు. కాళేశ్వరం దండగా అంటూ కాంగ్రెస్ నాయకులు పబ్బం గడుపుకునే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంలో రెండు పిల్లర్లు కుంగి పోతే రిపేర్ చేయకుండా కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమపై కోపంతో నేతన్నలకు బతుకమ్మ చీరెలు ఆర్డర్ ఇవ్వడం లేదని అన్నారు. రైతులకు నీళు ఇవ్వకుండా మిగతా 12లో..



### మరో ఎంపి అభ్యర్థిని ప్రకటించిన బిఆర్ఎస్

మహబూబ్‌నగర్ అభ్యర్థిగా ఎంపి మన్నెకే ఛాన్స్

హైదరాబాద్,మార్చి5: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక విషయంలో బీఆర్ఎస్ పార్టీ వేగం పెంచింది. ఇప్పటికే నాలుగు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. తాజాగా మరో అభ్యర్థిని ఖరారు చేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా ప్రస్తుత ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి పేరును కేసీఆర్ ఖరారు చేశారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గాల నేతలతో కేసీఆర్ సమావేశమై ఈ మిగతా స్టేట్ రౌండప్ లో

# గులాబీతోటలో చేరిన ఏనుగు

కలసి పోటీచేయాలని బిఆర్ఎస్, బిఎస్పీ నిర్ణయం

కేసీఆర్‌తో బిఎస్పీ అధినేత ప్రవీణ్‌కుమార్ చర్చలు

కలసి ఎన్నికల్లో పోటీకి దిగుతామన్న కేసీఆర్

మాయావతితో మాట్లాడుతానన్న వెల్లడి



హైదరాబాద్,మార్చి5: తెలంగాణ రాజకీయాలు కీలక మలుపులు తిరుగుతున్నాయి. భారత రాష్ట్ర సమితి.. బహుజన సమాజ్ పార్టీతో పొత్తులు పెట్టుకోవాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ .. కేసీఆర్ తో సమావేశం అయ్యారు. కలసి పని చేయడంపై చర్చించారు. పొత్తులు మిగతా స్టేట్ రౌండప్ లో

### పర్వతగిరి మండలం మోత్య తండాలో విషాదం

విద్యుత్ షాక్‌తో నలుగురు మృత్యువాత

వరంగల్,మార్చి5: పర్వతగిరి మండలం మోత్య తండాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్ గురైన నలుగురు వ్యక్తులు చనిపోయారు. భూఖ్య దేవేందర్ అనే వ్యక్తి ఘటనా

మిగతా 12లో..



### తెలంగాణలో మరో 47 మంది

# డీఎస్పీలు బదిలీ

డీఎస్పీ ప్రణీత్ సస్పెండ్ చేస్తూ నిర్ణయం

హైదరాబాద్,మార్చి5: తెలంగాణలో పోలీసుల బదిలీల పర్వం కొనసాగుతోంది. మరో 47 మందిని బదిలీ చేస్తూ.. సోమవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. అలాగే గత ప్రభుత్వ హయాంలో ఇంటెలిజెన్స్ బ్యూరోలో పనిచేసిన డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావును సస్పెండ్ మిగతా 2లో..

## మాదిగలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి

– తెలంగాణ మాదిగ హక్కుల దండోరా



ఖైరతాబాద్: మార్చ్ 5 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ కులస్తులకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మర్మముల మల్లేష్ మాదిగ, మొండి కత్తి లింగన్నను రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తూ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణ బిల్లును తక్షణమే పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఐదు లక్షలు ఉన్న రైతు బీమాని 10 లక్షలు, ద్వాకా మహిళలకు 4 లక్షల వరకు పెంచి జీవిత బీమా కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగ, మాదిగ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల రుణాలను అందించాలని అన్నారు. అలాగే నామినేటెడ్ పదవులలో మాదిగ, మాదిగ ఉపకులాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్లు లద్ద నరసింహులు, కుశన పల్లి రవి, సంకటి శ్యామెల్, అధికార ప్రతినిధి మెట్టుపల్లి కొమురయ్య, మహిళా నాయకురాలు బొంగరాల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి రావును సన్మానిస్తున్న రజక సంఘం నాయకులు.



నిర్మల్ మార్చ్ 5 ( ప్రజా జ్యోతి )

మంగళవారం రోజు పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్రా కో కన్వీనర్, సుంకెట పోశెట్టి ఆద్వర్యంలో శ్రీహరి రావు ను సన్మానించారు. ఈ సందర్భంగా, సుంకెట పోశెట్టి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం చేస్తున్న కృషిని కొనియాడారు, ఇందులో భాగంగా తెలంగాణ పోరాట యోధులైన చిట్యాల ఐలమ్మ, దుద్దిల్ల శ్రీపాద రావు విగ్రహాలను హైదరా బాద్ లోని ట్యాంక్ బండ్ పై ప్రతి స్థాపించె ఆలోచన చేసినందు కు యావత్ తెలంగాణరజక జాతి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియ చేశారు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తులో జిల్లాలోని రజక జాతి అభివృద్ధి కోసం అండ దండ లు ఉండాలనీ కోరారు. ఈ కార్యా క్రమం లో రజక సంఘం నాయకులు, మారాజు గంగాధర్, తమ్మరాసి. నాగేష్ తది తరులు పాల్గొన్నారు.

## టెంట్ హౌస్ షాపును ప్రారంభించిన బీసీ సెల్ నేత మేడారం ప్రదీప్



నిర్మల్ మార్చ్ 5 ( ప్రజా జ్యోతి )

మంగళవారం రోజు గాంధీచౌక్ 24 వార్డులో మా చిన్ననాటి మిత్రుడు గుంజాల శ్రీ రాం మోహన్ నూతన శ్రీ లక్ష్మి నర్సింహా టెంట్ హౌస్ ను ప్రారంభించిన బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేడారం ప్రదీప్. ఈకార్యక్రమంలో బంగారు రాజేశ్వర్, శేఖర్,జీవన్,పోతన్న మరియు స్థానికులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మౌలాలి, మార్చి 5, (ప్రజాజ్యోతి):

పరిసరాల పరిశుభ్రత అందరీ బాధ్యత అని, దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు సంపూర్ణ సహకారాన్ని అందించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. అదే విధంగా డివిజన్ పరిధి లోని వివిధ మురికి వాడ లు, కాలనీలలో పారిశుద్ధ్య సమస్యల పై స్థానికు ల నుంచి ఎటువంటి ఫిర్యాదు రాకుండా పారి శుద్ధ్య సిబ్బంది ఇంకా మంచిగా పని చేయాలని సూచించారు. మంగళ వా రం మౌలాలి డివిజన్ పరిధిలోని గీతా నగర్ పార్క్ లో పారిశుద్ధ్య అధికారులు, కార్మికు లు ,స్థానికులతో కలిసి 'స్వచ్ఛ సర్వేక్షణ' పై ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన కా ర్పొ రే ట ర్ మాట్లాడుతూ..పరిసరాల పరిశుభ్రంగా ఉంచడంలో జీహెచ్ ఎంసీ పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషి ఎంతైనా అభినందనీయమన్నారు. వారు చేస్తున్న కృషికి, ప్రజలందరూ తమ వంతు సహకారం అందించాల న్నారు. మీ ఇంటినే కాకుం డా, ఇంటి పరిసరాలను, కాల నీలలో అంతర్గత రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మీ అందరి పై ఎంతో ఉందన్నారు. ఇళ్ళల్లో తడి పొడి చెత్త ను వేర్వేరు బుట్టల్లో నింపి, ప్రతి రోజు ఉదయ మే మీ ఇంటికి వచ్చి చెత్త ను సేకరించే ఆటో రిక్షా కార్మికులకు అంద చేయాలని సూచిం చారు. తద్వారా క్లీన్ అండ్ గ్రీన్ మౌలాలికి సహకరించాలని కార్పొరే టర్ కోరారు. శానిటేషన్ కార్మికులు నిరంతరం ప్రతి రోజు చెత్త తీస్తూనే ఉన్నా రని, ప్రతిరోజు ఆటో రిక్షా కార్మికులు ఉదయమే మీ ఇంటి వద్దకే వచ్చి చెత్త సేకరిస్తున్నా, ఇంకా మెయిన్ రోడ్ల మీద, కాలనీ ఎంట్రన్స్ పాయిం ట్ దగ్గర ఎందుకు చెత్త కుప్పలు దర్శనమిస్తు న్నాయని..? కార్పొరేటర్ ప్రశ్నించారు. ఖాళీ ప్లాట్లు, రోడ్ల పైన, ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు పారే య వద్దని ఆమె కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ లు అంజమ్మ, భారతి, కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ తో పాటు కాలనీ వాసులు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు.



# జాతీయస్థాయి సాఫ్ట్బాల్ క్రీడాకారులకు అభినందనల వెల్లువ

**41 వ జూనియర్ జాతీయస్థాయి సాఫ్ట్బాల్ బాల బాలికల పోటీలలో పాల్గొన్న జిల్లా క్రీడాకారులు**

**జాతీయస్థాయిలో సత్తా చాటిన నేరడిగొండ కేజీబీవీ విద్యార్థినిలు**



నేరడిగొండ మార్చ్ 5 ( ప్రజా జ్యోతి):

బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన 41 వ జూనియర్ జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో తెలంగాణ బాలికల జట్టు కేరళ జట్టుపై గెలుపొంది,మొదటి స్థానం పొంది బంగారు పతకాన్ని సాధించిన విషయం విధితమే,మంగళవారం సాఫ్ట్బాల్ జిల్లా అధ్యక్షుడు బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, క్రీడాకారులను తన స్వాగృహంలో ట్రోఫీలతో అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని ఎల్లవేళల క్రీడాకారులకు నా సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు, అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా విద్యాధికారి ని కలిసి తమ ట్రోపీలతో క్రీడాకారులు తమ సంతోషాన్ని పంచుకున్నారు, అనంతరం కలెక్టర్ క్రీడాకారులను అభినందించారు జిల్లాకు మరిన్ని పథకాలు సాధించాలని పేర్కొన్నారు,ఈ క్రీడలలో జిల్లా నుండి నేరడిగొండ కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు,డి శిరీష, ఏం అలేఖ్య, బి వనిత, లు పాల్గొని చక్కటి ప్రదర్శనను కనబరిచి జిల్లాకు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సాఫ్ట్బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్, జ్యోతిరామ్, ప్రత్యేక అధికారిని రజిత, కేజీబీవీ, పి ఈ టి స్నేహ, కోచ్ రవి, క్రీడాకారిణులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న కలెక్టర్కు కంది శ్రీనివాస రెడ్డి వీడ్కోలు

రాహుల్ రాజ్ సేవలను ప్రశంసిస్తూ శాలువాతో సత్కారం



మరింత ఉన్నత స్థాయికి చేరు కోవాలని ఆకాంక్ష

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5, (ప్రజాజ్యోతి)

బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘణంగా వీడ్కోలు పలికారు. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ కంది శ్రీనివాస రెడ్డి ఆది వారం రాత్రి కాంగ్రెస్ నాయకులతో కలిసి కలెక్టర్ కార్యాలయా న్ని సందర్శించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బదిలీ పై మెదక్ జిల్లాకు వెళ్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్ ను శాలువాతో సత్కరించారు. ఇన్నాళ్లు తన సర్వీస్ లో జిల్లాకందించిన సేవ లను కొనియాడారు. జిల్లా కలెక్ట ర్ గా తన విధులను సమర్థవం తంగా నిర్వర్తించారని అన్నారు. జిల్లాలో వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్నారని, ముమ్మం దు తన ఉద్యోగ జీవితంలో మ రింత ఉన్నస్థాయికి చేరుకో వా లని ఆకాంక్షించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భో జారెడ్డి, జైనథ్ జడ్పీటీసీ తుమ్మ ల అరుంధతి - వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాల్ల పోతా రెడ్డి, బాయిన్ వా ర్ గంగారెడ్డి తదితరులు పా ల్గొన్నారు.

## నేడు..తాగు నీటి సరఫరా నిలిపి వేత

మౌలాలి, మార్చి 5, (ప్రజాజ్యోతి):

వాటర్ రిజర్వాయర్ శుభ్ర పరచ డం, నిర్వహణ పనుల కారణంగా బుధ వారం ఈ నెల 7 వ తేదిన వాజ్పే య్ నగర్ రిజర్వాయర్ (11 ఎంఎల్ సర్వీస్ లెవ ల్) పరిధిలోని దిగువ ప్రాంతాలకు తాగు నీటి సరఫరా ఉండ బోదని జలమండలి అధికారులు తెలిపారు. కాకతీయ నగర్, వినాయ క్ నగర్, భగత్ సింగ్ నగ ర్, కేశవ్ నగర్, శ్రీ కృష్ణ నగర్, సీతారాం నగర్, దేవి నగర్, సైనిక్ నగర్, రామ్ బ్రహ్మనగర్, పాత నేరే డ్మెట్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. ఈ అంతరాయాన్ని గమ నించి ప్రజలు తమకు సహకరించాలని కోరారు

# మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని లకావత్ లక్ష్మీనారాయణకు కేటాయించాలి

– లంబాడ హక్కుల పోరాట సమితి ఏక్ మత్రో

ఖైరతాబాద్: మార్చ్ 5 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాలుగా అహర్నిశలు పనిచేస్తున్న టిపిసిసి సభ్యులు డాక్టర్ లకా వత్ లక్ష్మీనారాయణ నాయక్ కు మహబూబా బాద్ పార్లమెంటు స్థానాన్ని కేటాయించాలని లం బాడ హక్కుల పోరాట సమితి ఏక్ మత్రో కాంగ్రె స్ పార్టీకి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళ వారం సోమాజిగూడ ప్రెస్ బ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పోరాట సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు మంగి లాల్ నాయక్, మహ బూబాబాద్ పార్లమెంటరీ ఇంచార్జ్ తేజావత్ రవీందర్ నాయక్, కురివి మండల అధ్యక్షుడు బా నోతు లక్ష్మీ నాయక్ లు మాట్లాడారు.. ఉన్నత మైన చదువులు చదువుకున్న వ్యక్తి లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అని అన్నారు.ఇతర పార్టీలలో ఎన్నో అవకాశాలు వచ్చిన పార్టీ మార కుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పని చేసిన కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్త లక్ష్మీ నారాయణ నాయక్ అని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పనిచేసి యశ స్విని రెడ్డి గెలుపులో ప్రధాన భూమిక పోషిం చారని అన్నారు. మహబూబాద్ ప్రాంత ంలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, బయ్యారం చెరువు, భద్రాచలం ఆయకట్ట, మిర్చి, పసుపు, వరి బోర్డు అలాగే నర్సంపేట నీటిపారుదల సమస్యలు, గిరిజన యూనివర్సిటీ సమస్యలు, పోడు భూముల సమస్యలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి ఆయన అని అన్నారు. లక్ష్మీనారాయణ నాయక్ సీటు కేటా యిస్తే ఐదు లక్షల ఓట్ల ఆదిక్యం తో గెలిపిం చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు మోచిలాల్, నాగేందర్ నాయక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5, (ప్రజాజ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని బుద్ధనగర్ కాలనికి చెందిన మాజీ ఎంపీటీ సీ సభ్యుడు భవాలె సత్యానం ద్ అన్నా భవాలె శిలానంద్ ఇ టీవల గుండె పోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి బాధిత కు టుంబాన్ని పరామర్శించి, మృ తి పట్ల ప్రగాఢ సానుభూతి తె లిపారు.ఈ కార్యక్రమంలో దిలీ ప్ మోరే, రాజ్ వర్ధన్ మస్కె, మాజీ ఎంపీటీసీ సభ్యుడు భ వాలెసత్యానంద్, మహమ్మద్ జునేద్, శివాజీ కాళే, లక్ష్మన్ కాళే, డాక్టర్ భారత్,తదితరు లు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

సిరికొండ మార్చి 5, (ప్రజా జ్యోతి)



సిరి కొండ మండ లం లోని పొన్న గ్రామ ంలో మం గళ వారం బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ నూత న గ్రామ పంచాయితీ, అంగ న్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భం గా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ మాట్లాడుతూ ప్రజలకు మ రింత మెరుగైన పాలన అందించాలి. అనే లక్ష్యంగా ముందుకు సాగుదామని, మన ప్రాంతాన్ని మరింత అభి వృద్ధి చేసుకుందా మని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనిల్ అన్న యువ సైన్యం సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.

# జిల్లా ప్రజలను నిరాశ పర్చిన మోదీ పర్యటన

### కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డి భోజారెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 5, (ప్రజా జ్యోతి)



దేశ ప్రధాని మోదీ ఆదిలాబాద్ పర్యటన కు ఒక టైంపాస్ టూర్ గా వచ్చారని కాంగ్రెస్ నాయకు లు డీసీసీబి ఛైర్మన్ అడ్డి భోజా రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కంది శ్రీనివాస రెడ్డి ప్రజాసేవా భవన్లో ఆయ న కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడా రు. మోదీ సభ పై ఆయన విమ ర్శనాస్త్రాలు సంధించారు. గిరి జన యూనివర్సిటీ , టెక్స్ టైల్ పార్క్ , విమానాశ్రయం, సీసీఐ, ఆదిలాబాద్ ఆర్మూర్ రైల్వే లైన్ లాంటి దీర్ఘకాలిక డిమాండ్లపై మోదీ ఒక హామీ అయినా ఇ వ్వకుండా కేవలం రాజకీయం గా విమర్శలు చేసి వెళ్లిపోయా రని ఆయన మండిపడ్డారు. కే వలం ఎన్నికల కోసమే వచ్చారని, ప్రజలను మరోసారి మభ్య పెట్టారని ఆరోపించారు.మూడు నెలల్లో ముప్పై వేల ఉద్యోగాలి చ్చిన తమ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు తగవన్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం తో కాంగ్రె స్ ను పోల్చడాన్ని తప్పుబ ట్టా రు. ఆదిలాబాద్ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్రధాని మోదీ బీజేపీ విజయ సంకల్పసభ ఉ త్తుత్తి సభ అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశా రు. దీర్ఘకా లికంగా పెండింగ్లో ఉన్న సమ స్యలకు పరిష్కారం దొరుకుతుం దని భావించారని అన్నారు. కా నీ ఆశలపై నీళ్లు చల్లుతూ ఆ యన పర్యటన సాగిందన్నారు. సభలో ఏ ఒక్క హామీనిగానీ, ఏ ఒక్క డిమాండ్ గానీ ప్రస్తావించ లేదన్నారు. కేవలం రాజకీయం గా విమర్శలు చేశారంటూ మం డిపడ్డారు. బీజేపీ వైఖరి ఏమి టో ప్రజలకు అర్థమైపోయింద ని, రాబోయే ఎన్నికల్లో తగినరీతిలో బుద్ధిచెబుతారని పేర్కొ న్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్ రావు పటేల్, కాంగ్రెస్ పార్టీ పట్ట ణ అధ్యక్షుడు నగేష్, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రా వు, మాజీ ఎంపీపీ మంచికట్ల ఆశమ్మ, నాయకులు ఎంఏ. షకిల్, రఫిక్, యాల్ల పోతారె డ్డి, బాయిన్వార్ గంగారెడ్డి, రాజ్ మహమ్మద్, బూర్ల శంకర య్య, కోరేటి కిషన్, రమణ, త లాచౌష్, మహిళా నాయకురా లు లత, సోనియా, మంథని, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యా శాఖ అధికారిగా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల్ ( ప్రజాజ్యోతి) మార్చి05 :



జోగులాంబ గద్వాల జిల్లా విద్యా శాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్య తలను చేపట్టిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)అపూర్వ చౌహాన్ ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారిగా మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పూర్తి బాధ్యతలను చేపట్టడం జరిగింది.ఆయన మాట్లాడుతూ,విద్యాశాఖ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## చల్లా వెంకట్రామిరెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ పార్టీ యూత్



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 05:

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం డైనమిక్ లీడర్ అలంపూర్ పులిబిడ్డ ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా, వెంకట్రమిరెడ్డి,జన్మదినం సందర్భంగా ఎర్రవల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ లీడర్ పరుష ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.యూత్ లీడర్ పరుష మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవడానికి,దేవుడు ఆయనకు మంచిఆయుష్షును.ఆరోగ్యాన్ని.ఇవ్వాలనిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా టీ.బాలచంద్రుడు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 05 :




జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ గా టీ. బాలచంద్రుడు నియమి తుల య్యారు. మంగళ వారం ఆయన ట్రాఫిక్ పోలీ స్ స్టేషన్ కార్యాల యంలో బాధ్యతలు తీసుకున్నారు. గద్వాల పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి బదిలీపై ట్రాఫిక్ ఎస్సై గా వచ్చినట్టు తెలిపారు. అదేవిధ ంగా ఇక్కడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన విజయ్ భాస్కర్ ను గద్వాల హెడ్ క్వాటర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై టీ బాలచంద్రుడు మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలంతా సహ కరించాలని కోరారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ట్రాఫిక్ రూల్స్ ఉల్లం ఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించలేదని పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరు కూడా మద్యం తాగి వాహనం నడపకూడదని , వాహనం నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్సై తెలియజేసారు.

## టిఈటి నోటిఫికేషన్ విడుదల చేయాలి

కోదండరాం కి వినతి పత్రం ఇచ్చిన డాక్టర్. ప్రేమ్ కుమార్

అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి)మార్చి 05:



తెలంగాణ ప్రభుత్వం వెంటనే టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి ,ప్రొఫెసర్ కోదండరాంకి వినతిపత్రం సమర్పించారు. జోగులా ంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం యాక్తా పురం గ్రామానికి చెందిన డాక్టర్, ప్రేమ్ కుమార్ మాటాడుతూ, టెట్ నోటిఫికేషన్ లేకుండా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల ఎంతోమంది నిరుద్యోగులు నష్టపోతారు.టెట్ రాయనివారు,టెట్ అర్హత సాధించని వారు వేలాది మంది నిరుద్యోగులు టిటిసి మరియు బిఈడి చేసి అర్హత పొందని వారు టెట్ రాయని వారు ఉన్నారని,వారిని దృష్టిలో ఉంచుకొని వారికి న్యాయం జరిగేలా టెట్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రొఫెసర్ కోదండరాం ని కలిసి వినతిపత్రం సమర్పించారు. సనుకులంగా స్పందించిన ప్రొఫెసర్ కోదండరాం.

## ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణ నాయుడు



అలంపూర్ డివిజన్( ప్రజాజ్యోతి) మార్చి 05:

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తిమ్మాపురం నారాయణ నాయుడు మాట్లాడుతూ.. చల్లా వెంకటరామిరెడ్డి భవిష్యత్తులో ఇలాంటి బర్త్డేలు జరుపుకోవడానికి దేవుడు మంచి ఆరోగ్యమును, ఆయుష్.నివ్వాలని అనంతరం రాజకీయంలో కూడా ఉన్నతమైన పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.వీరితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- కేంద్రం సహకారం లేనిదే రాష్ట్ర అభివృద్ధి చెందదు
- మా సంకల్పం వికసితభారత్

బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్

మహబూబ్ నగర్ మార్చి 5 ( ప్రజాజ్యోతి బ్యూరో )




తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కేంద్ర సహకారం లేనిదే రాష్ట్ర అభివృద్ధి చెందదని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ పేర్కొన్నారు. మంగ ళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వడం జరిగిందని, అణగా రిన వర్గాలకు సామాజిక భద్రత కింద పీఎం జంధన్ యోజన. పిఎం సురక్ష బీమా యోజనపీఎం జీవన్ జ్యోతి బీమాయోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం సానిధి యోజన, ఆయుష్మాన్ భారత్ లో భాగంగా ప్రపంచం లోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం అమలు చేస్తు న్నారని, పీఎం జన ఆరోగ్య యోజన ప్రతి ఏటా కుటుం బానికి 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించిం దన్నారు. రాష్ట్రంలో 75.75 లక్షలకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ చేసి5213 ఆరోగ్యశ్రీ యొక్క కేంద్రాలు ప్రారంభించడం ద్వారా తెలంగాణ ప్రజలకు ఉచిత సార్వత్రిక ప్రాథమిక ఆరోగ్య సేవలు అందిస్తూ పీఎం భారతీయ జనతా ఔషధ పరియోజన అందుబాటు ధరల్లో నాణ్యమైన మందులను విక్రయిస్తూ రాష్ట్రంలో పనిచేస్తున్న జన ఔషధ దుకాణాలు 186 వున్నాయ న్నారు.దేశ ప్రధాని మోదీ పదిన్న పాలనలో పాలనలో పారదర్శకత ఉందా లేదా అన్నది ముఖ్యమని, నాటికి మోదీ చరిష్మా పెరిగిందన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అన్న మాట ప్రభుత్వం ఒక్క రూపాయి ఇస్తే ప్రజలకు 15 పైసలు మాత్రమే చేరుతుందని ఈరోజు ప్రభుత్వం ఇచ్చే ప్రతి రూపాయి ప్రజల ఖాతాలో నేరుగా జమ అవుతుందన్నారు.నల్లధనం స్విచ్ బ్యాంకుల్లో భారతీయులు వేసిన డబ్బులు వెనక్కి తీసుకువస్తే ప్రతి ఒక్కరికి 15 లక్షల చొప్పున వస్తుందని మోడీ అన్నారని దాన్ని కొందరు రాజకీయంగా వక్రీక రించి తమకు ఓట్లు వేయించుకునేందుకు అబద్దాలు చెబుతున్నార న్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ బై ఎలక్షన్ సందర్భంలో రెండు నెలల్లో తెలంగాణ వస్తుందన్నారు. ఎన్నికల్లో గెలిచారు. రెండు నెలలు గడిచింది ...మూడు నెలలు గడిచింది ఇదే మాదిరిగా పత్రిక సమావేశం పెట్టినప్పుడు మీలాంటి పత్రిక మిత్రులు రెండు నెలల్లో తెలంగాణ వస్తుందన్నారు ఏమైందని ప్రశ్నించారు. లక్ష్యం గొప్పది దాని సాధించే ప్రయత్నంలో ఆలస్యం కావచ్చు కానీ అంతిమంగా తెలంగాణ వచ్చింది సంటోషమన్నారు.అలానే నల్లధనం వెనక్కి తెచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సంకల్పంతో ముందుకు పోతుందా లేదా అన్నది చూడాలని ఈరోజు మోదీ గొప్ప విజేత ప్రపంచ దేశాల ప్రజల మనసుల్లో ఉన్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు.కవిత అరెస్టు అంశం ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థ విచారణ చేస్తున్నది. ఆ సంస్థకు స్వేచ్ఛను ఇవ్వాలనే ప్రభుత్వం దానిలో జోక్యం చేసుకోవడం లేదన్నారు. వారి పనిని వారు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కేంద్ర ప్రభుత్వం అని అంతిమంగా ప్రభుత్వం సుపరిపాలన అందించాలన్నదే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజ్, జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు క్రిస్టియన్ నాయక్, కృష్ణవర్ధన్ రెడ్డి,పి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, బుచ్చిరెడ్డి, అంజయ్య, చిన్న వీరయ్య, నారాయణ యాదవ్, కే. సతీష్ కుమార్, మఠం మయుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

మహబూబ్ నగర్ మార్చి 5 ( ప్రజా జ్యోతి బ్యూరో )



పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అధికారు లను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయపు సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మార్చి 18వ తేది నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల కేంద్రాల ప్రధాన పర్యవేక్షకులు, శాఖాధికారుల సన్నాహక సమా వేశం జరిగింది. జిల్లాలో 59 పరీక్షా కేంద్రాల్లో 12865 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ పరీక్షలకు సంబంధించిన సూచనలు ఆదేశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రవీం దర్ సమా వేశంలో పాల్గొన్న ప్రధాన పర్య వేక్షకులు, శాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులకు వివరించారు. మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రంలో వాడడం నిషే ధించబడిందనీ, విద్యా ర్థులకు అవసరమైన సదుపాయా లన్నీ అందుబాటులో ఉంచాలనీ జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ జి.కమలాకర్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగ కార్యదర్శి వి. వెంకట్రా ముదు, బాలు యాదవ్ బైకాని, దుంకుడు శ్రీనివాస్ మరియు ఇతర విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుకా ఎల్లమ్మ కు బోనాలు

అమ్మా దీవించు తల్లి
ఆకట్టుకున్న కాంతారాల నృత్యం

మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :





కౌండిన్యుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుకా మాత (ఎల్లమ్మ) ఆశీస్సులు ఎల్లప్పుడు కలిగి ఉండాలని మంగళవారం మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో 30వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు అనుగుణంగాఆధ్యాత్మిక చింతనతోనే పసుపు కుంకు మలతో అందంగా అలం కరించిన బోనాలను తయారు చేసి మహిళలు నూతన వస్త్రా లు దరిం చిన నెత్తిన పెట్టుకుని ప్రధాన వీదుల గుండా ఊరేగించారు. ఈ బోనాలు ఉరేగిం పులో నూతన కాంత రాలు, బేతాలు, పోత రాజుల,శివ సత్తుల విన్యాసాలు, యువకుల నృత్యాలు. శివ సత్తుల పూనకాలు డబ్బు వాయిద్యాల మధ్య మరి యు డిజే సౌండ్ తో పుర వీదుల గుండా తరు లుతు యువకుల కేరింతల మధ్య అంగరంగ వైభవంగా బోనాలను అమ్మ వారికి సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కృష్ణ గౌడ్,ఆలయ చైర్మన్ కొండన్ సురేందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, ఆరే ళ్ళ జనార్దన్ గౌడ్, మంగ అశోక్ గౌడ్ కొం నర్సింలు గౌడ్ యాదగిరి గౌడ్, విద్యాదర్ గౌడ్. ముత్యం గౌడ్ . మంగ నారాగౌడ్, శంకర్ గౌడ్ గ లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు గౌడ సంఘం సభ్యులు, మహిళలు భారి ఎత్తున పాల్గొన్నారు.

## 'ఎంఎంటీఎస్ రైలు'కు నేరేడ్ మెట్ లో ఘన స్వాగతం

మల్కాజిగిరి, మార్చి 05, (ప్రజాజ్యోతి):



ఘట్ కేసర్ నర్ నుంచి లింగంపల్లి (వయా నేరేడ్ మెట్ ) వరకూ నూతనంగా ప్రవేశ పెట్టిన ఎంఎంటీఎస్ రైలుకు మంగళవారం నాడు నేరేడ్ మెట్ రైల్వేస్టేషన్లో బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్, బిజేపి సీనియర్ నేత, మల్కాజిగిరి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఎం. బాల లింగం తదితరులు ఎంఎంటి ఎస్ రైలుపై పూలు చల్లి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ.. నేరేడ్ మెట్ రైల్వే స్టేషన్ గుండా ఎంఎంటి ఎస్ రైలు




నడపటం సంతోషంగా ఉందన్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు చెల్లించకుండా సహ కరించక పోయి నా,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకారంతో కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను కేంద్ర ప్రభుత్వం చెల్లించడంతో నేడు ఎంఎంటీఎస్ రైలు2వ దశలో మల్కాజిగిరి నేరేడ్ మెట్ మీదుగా రాక పోకలు సాగించడం హర్షనీయమన్నారు. మల్కాజిగిరి,నేరేడ్ మెట్ ,వినాయక్ నగర్ ,గౌతంనగర్ , మౌలాలి,ఆనంద్ బాగ్ డివి జన్ ప్రజలకు ఎంతో ఉపయోగక రమ న్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎంఎంటిఎస్ రైల్వేసౌకర్యాన్ని అందు బాటులోకి తీసుకు వచ్చిన ఘనత బిజేపే ప్రభుత్వాని దేనన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ' ' జ ై నరేంద్రమోదీ , జై కిషన్ రెడ్డి.." అంటూ కా ర్పొరేటర్, బీజేపీ నాయకులు బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జిల్లె ల రాము యాదవ్, గౌలీకర్ ఆనంద్ , బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు శ్రీని వాస్ ముదిరాజ్, డీఎన్ వెంకటేష్ , పాండు రంగం గుప్తా,జీడి. బాలచందర్ గౌడ్,సందిళ్ల రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గున్నాల లక్ష్మణ్ గౌడ్,మంగేష్ కుమార్, గోపాల కృష్ణ యాదవ్, లింగారావు, చింతకుంట విఠోభా, సుని ల్ యాదవ్, మడిపడిగ జగదీష్ గౌడ్, కిరణ్శ్రే, ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు



## కందూర్ ఆలయంలో టెంకాయల వేలం నేడే

దేవరకద్ర, మార్చి 5 (ప్రజాజ్యోతి)

దక్షిణ కాశీగా పేరుగాంచిన అడ్డాకుల మండలంలోని కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలను పురస్కరించుకుని టెంకాయలు, లడ్డు, పులిహోర, తలనీలాల వేలం బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈ.వో రాజేశ్వర్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. టెంకాయలకు 50 వేలు, లడ్డు, పులిహోర 50 వేలు, తలనీలాల 10 వేలు, కొబ్బరి చిప్పలకు 10 వేల రూపాయలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలని ఆయన సూచించారు.

## ప్రజాదీవెన సభకు తరలిరండి

దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్

దేవరకద్ర, మార్చి 5 (ప్రజాజ్యోతి)



మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహిస్తున్న ప్రజాదీవెన సభకు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని దేవరకద్ర నియో జకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్ కోరారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## 14 ఏళ్ల వనవాసం పూర్తయింది ఇక పట్టాభిషేకమే మిగిలింది

బండారి శాంతి కుమార్

మహబూబ్ నగర్ మార్చ్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో )



తాను పార్టీలో చేరి ఎంపిగా బరిలో నిలిచేందుకు 14 ఏళ్ల నిరీక్షణ, వన వాసం లాంటి పరీక్షలు పూర్తి చేసుకు న్నానని ఇక తనకు, తన సేవలు గుర్తించి పార్టీ అధిష్ఠానం పార్లమెంటు ఎన్నికల్లో నిలబడేం దుకు అవకాశం ఇస్తే గెలుపు సిద్ధిస్తుందని తద్వారా పట్టాభిషేకం జరుగుతుందని బండారి శాంతి కుమార్ ధీమా వ్యక్తం చేశారు. మంగళ వారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పార్టీ సూచన మేరకు రెండు పర్యాయాలు త్యాగం చేయడం జరిగింది అని పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసి పార్టీ విలువలకు కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. తన సేవలను గుర్తించి పార్టీ తనకు కచ్చితంగా పార్లమెంటు బరిలో నిలిచేందుకు టికెట్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సియం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



మహబూబ్ నగర్ మార్చి 5 ( ప్రజాజ్యోతి బ్యూరో )

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్బంగా అన్ని రకాల ఏర్పాట్లను డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మరియు మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీ తో కలిసి ముఖ్యమంత్రి సభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ పరిశీలి ంచారు. ముందుగా స్థానిక స్టేడియం గ్రౌండ్లో ముఖ్యమంత్రి హెలిప్యా డ్, ల్యాండింగ్ కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనం తరం ఎంవి ఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే ప్రజా దీవెన సభా వేదిక దగ్గర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధా న కార్యదర్శి వినోద్ కుమార్, మహబూబ్ నగర్ మున్సిఫల్ చైర్మెన్ ఆనం ద్ గౌడ్, వైస్ చైర్మెన షబ్బీర్ అహ్మద్, పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తంబు పెట్టు..పైసా పట్టు

- పేదల బియ్యంతో రేషన్ డీలర్ల దందా..
- రేషన్ డీలర్లే లబ్దిదారుల నుండి బియ్యం కొంటున్న పరిస్థితి..
- ఓ రేషన్ డీలర్ నెల అక్రమ సంపాదన నెలకు అక్షరాల లక్ష
- మరి కొంత మంది డీలర్లు సబ్బులు,సర్ఫులు ఇస్తునారోచ్..
- రేషన్ షాపుల ముందే బియ్యం కొంటున్న వ్యాపారులు..
- ఓ మండల పార్టీ అధ్యక్షుడి నాన్నే బియ్యం దందా చేస్తున్న వైనం
- రాత్రి తొమ్మిది గంటల వరకు బియ్యం పంపిణీ చేయడం పట్ల పలు అనుమానాలు
- అధికారుల మోనం వెనుక ఆంతర్యం ఎంటి..?






**ఇనుగుర్తి మార్చి 05 (ప్రజా జ్యోతి):** మండలంలోని కొంత మంది రేషన్ డీలర్ల అగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం ఇవ్వాల్సిన రేషన్ డీలర్లే బరితెగించి మరి దందా చేస్తున్నారు.బియ్యం పంపిణీ చేయవలసిన రేషన్ డీలరే రేషన్ బియ్యం కొంటు తిరిగి అధిక ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.ఇంతటి తతంగం జరుగుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనే చర్చ మండలంలో జోరుగా కొనసాగుతోంది.

**ఏడు రూపాయలకు కొనుడు.. పదిహేను రూపాయలకు అమ్ముడు.**

నిరుపేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్దిదారుల నుండి తంబు పెట్టించుకొని బియ్యం ఇవ్వకుండా ఏడు రూపాయల చొప్పున ఖరీదు చేసుకొని డీలర్లే బియ్యం కొంటున్నారు.రాత్రి పూట ఎవరికి తెలువకుండా గుట్టుచప్పుడు కాకుండా బియ్యాన్ని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

**లబ్దిదారులకు ఇవ్వకుండా...**

రెక్కాడితే కాని బొక్కడని నిరుపేదల నుండి తంబు పెట్టించుకొని బియ్యం ఇవ్వకుండా ఖరీదు కట్టి ఇస్తున్నారు.అంతే కాకుండా కొన్ని డీలర్ల షాపుల వద్దనే వ్యాపారస్తులు మకాం వేసుకుని ఉంటూ డీలర్లు జోకిన బియ్యానికి కొనుగోలు చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.మరికొందరు డీలర్లు బియ్యం పంపిణీ చేయకుండా సబ్బులు,సర్ఫులు పంపిణీ చేస్తున్నారు.మండలంలో ఓ రేషన్ డీలర్ అవినీతిగా సంపాదించే అక్రమ సొమ్ము నెలకు అక్షరాల లక్ష రూపాయలు అనే చర్చ మండలంలో విపరితంగా కొనసాగుతుంది.అంతే కాకుండా మండలానికి చెందిన ఓ పార్టీ అధ్యక్షుడి నాన్నే బియ్యం కొనుగోలు చేస్తడనే చర్చ మండలంలో జోరుగా సాగుతోంది.

**రాత్రి పూట బియ్యం పంపిణీ..**

మండలంలోని కొంత మంది డీలర్లు రాత్రి తొమ్మిది,పది గంటల వరకు బియ్యం పంపిణీ చేస్తూన్నారు.రాత్రి వరకు బియ్యం పంపిణీ చేయడానికి డీలర్ల అంత ఉత్సాహంగా ఎందుకు ఉన్నారనే అనుమానాలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి

**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు...**

రోజు రోజుకు రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులు పెరుగుతున్న, నేరుగా రేషన్ డిలర్లే బియ్యం కొంటు, డబ్బులు వద్దంటే సబ్బులు,సర్ఫులు అంటగడుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అనే చర్చ బస్టాండ్ వేదికగా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**డీలర్లు అక్రమాలకు పాల్పడితే రేషన షాపు సీజ్ చేస్తాం: శైలజ.తహసిల్దార్ ఇనుగుర్తి**

మండలంలోని రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే 6(A) చట్టం క్రింద కేసులు నమోదు చేసి రేషన్ షాపును సీజ్ చేస్తాం. పలు డీలర్ల మీద మాకు ఫిర్యాదులు అందాయి. ప్రత్యేక నిఘా బృందం ఏర్పాటు చేసి అవినీతి అక్రమ సంపాదనకు పాల్పడే డీలర్లపై తప్పక చర్యలు తీసుకుంటాం.

## ప్రాణం తీసిన చేపల వేట

* వాగులో ప్రమాదవశాత్తు మృతి చెందిన యువకుడు
*మరిపెడ మండలం ఉల్లేపల్లిలో విషాదం



**మరిపెడ మార్చ్05(ప్రజా జ్యోతి):** చేపల వేట యువకుడి ప్రాణం తీసింది. ఈ విషాద ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండ లంలోని ఉల్లేపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉల్లేపల్లి గ్రామానికి చెందిన ఆబోతు ఎల్లయ్య(32) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మంగళవారం వ్యవసాయక్షేత్రానికి వెళ్తుండగా గ్రామానికి చెందిన మాలోత్ హాలూ, మాలోత్ భావ్ సింగ్, మాలోత్ వెంకన్న, మరికొందరు చేపలు పడుతుండగా వారితో పాటుగా చేపలు పట్టేం దుకు వాగులోకి దిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ప్రమాదవశాత్తు చనిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా విద్యుత్ తో చేపలు పడుతుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. మృతుడికి భార్య ఓ కుమార్తె ఉన్నారు.

## ఆందోళనలో రైతులు



**శాయంపేట మార్చి 5 ప్రజా జ్యోతి :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని రైతులు యాసింగిలో ఎక్కువగా ఎస్సారెస్పీ నీటిపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. అయితే ఎస్సారెస్పీ నీళ్లు ఆశించినంతగా రాకపోవడంతో పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.20 రోజులుగా పంట భూములకు నీళ్లు లేక నెర్రలు పడి ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.పంటలకు అవసరమైన సాగు జలాలు సాఫీగా అందించేందుకు పై చర్చించి రైతులకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. రైతులు యాసంగిలో ఎక్కువగా ఎస్సారెస్పీ నీటిపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. నీళ్లు చివరి ఆనకట్టు వరకు అందగా ఇప్పుడు పూర్తిగా ఎస్సారెస్పీ 15 రోజుల నీళ్ల మీదనే ఆధార పడాల్సి వస్తుంది.15 రోజులకు ఒక సారి ఇస్తున్న చివరి ఆయకట్టు భూములకు వరకు అందేలా ఇస్తలేరు దీనితో పంటలు ఎండిపోతున్నాయి.అయితే సర్కార్ 24 కరెంటుతో పాటు ఎస్సారెస్పీ నీళ్లు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. సింగారం నుండి శాయంపేట ఆయకట్టు వరకు సుమారుగా 600 నుండి 1000 ఏకరాల వరకు ఆయకట్టు సాగునీరు ద్వారానే వ్యవసాయం చేస్తున్నారు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చివరి ఆయకట్టు వరకు అందిం చేటట్లు చూడాలని రైతులు కోరడుతున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు దానబోయిన సుధాకర్, అశోక్, సాధు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు,మన గుడి, డాక్యుమెంటరీ ఆవిష్కరణ



**శాయంపేట మార్చి 5 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని ఆరు శతాబ్దాలు చరిత్ర గలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి చరిత్రను ఆర్ సినీ ట్యూబర్ రాకేష్ చేరాల, మత్స్యగిరి స్వామి చరిత్రను తెలియజేస్తూ తీసిన డాక్యుమెంటరీ సోమవారం శాయంపేట తహసిల్దార్ సుభాషిని చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ డాక్యుమెంటరీలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చరిత్ర పూజా కార్యక్రమాలను తెలియజేస్తుందని దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి చేరాల తెలిపారు.

## బొమ్మపూర్ క్రాస్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు



**భూపాలపల్లి బ్యూరో మార్చి 5 (ప్రజాజ్యోతి):** మహాదేవపూర్ మండల కేంద్రంలోని బొమ్మపూర్ క్రాస్ వద్ద సిఐ. రాజేశ్వర్ రావు, ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు.ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ రాజేశ్వర్ రావు వాహనదారులకు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐ రాజేశ్వరరావు, ఎస్సై ప్రసాద్ తో పాటు సివిల్ కానిస్టేబుల్ కిషన్,కిరణ్,మరియు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామ వ్యవసాయ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ జన్మదినం సందర్భంగా అన్నదానం

**రఘునాథపల్లి, మార్చ్ 5 ( ప్రజాజ్యోతి) :** జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రఘునాథపల్లి మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, నోట్ బుక్స్ పంపిణి చేయడం జరిగింది. మంగళవారం గోవర్ధనగిరి గ్రామంలోని హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు బహుకరించారు. అలాగే జనగామ జిల్లా కేంద్రంలోని వర్ధన్ అనాథశ్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముసిపట్ల విజయ్ తన జన్మదినం సందర్భంగా స్థానిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## డంపింగ్ యార్డు తరలించాలి



* కాంగ్రెస్ నాయకుడు బానోత్ వెంకన్న

**మరిపెడ మార్చ్05 (ప్రజాజ్యోతి):** మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని కున్యాతండా గుట్టవద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును మరో చోటికి మార్చాలని, తండా వాసుల ఇబ్బందులు తొలగించేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా కోరినట్లు మరిపెడ కాంగ్రెస్ నాయకుడు బానోత్ వెంకన్న తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అభ్యర్థన లేఖను మంగళవారం జిల్లా కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు బానోత్ వెంకన్న మాట్లాడుతూ కున్యతండా సమీపంలో ఉన్న డంపింగ్ యార్డు తండాకు ఆనుకుని ఉండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. దుర్గంధం, పొగతో ప్రజలు శ్వాసకోస ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2019లో నిర్మించిన డంప్‌యార్డు మొత్తం మున్సిపాలిటీలో సేకరించిన వ్యర్థాలన్నింటినీ ఇక్కడే వేయడంతో కున్యాతండా వాసులు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. దీంతో డంపుయార్డును తరలించాలని కున్యాతండా వాసులు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌ను కోరగా ఈ విషయమై స్పందించిన ఆయన సమస్యలను అత్యంత ముఖ్యమైనవిగా పరిగణించి, కున్యాతండా నుండి డంప్‌యార్డును మరోచోటికి మార్చటం కోసం కలెక్టర్ కు అభ్యర్థన పత్రం ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నట్లు వెంకన్న తెలిపారు. వినతి అందించిన వారిలో బానోత్ రవి, బానోత్ నరేష్, బానోత్ రాజ్ కుమార్, బానోత్ రవి, బానోత్ లింబా, బానోత్ దస్రా, బానోత్ ఆలూ, బానోత్ ప్రసాద్, తదితరులున్నారు.

## రఘునాథపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక



**రఘునాథపల్లి, మార్చ్ 5( ప్రజాజ్యోతి)** రఘునాథపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక మంగళవారం మండలకేంద్రంలోని ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల నూతన ప్రెస్ అధ్యక్షునిగా ఆకుల మహేష్ (సూర్య)ప్రధాన కార్యదర్శిగా కందుల అనిల్ (మనం), కోశాధికారిగా కొన్నె సతీష్ (మన తెలంగాణ)ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా ఆకుల మహేష్ మాట్లాడుతూ తమకు బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులందరి సహకారంతో జర్నలిస్ట్ ల హక్కులు,సంక్షేమం కొరకు పోరాడతానని అన్నారు.అంతకు ముందు ఇటీవల గుండె పోటుతో మరణించిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుడు రాసమల్ల యాకస్వామి (ఎంజే టీవీ) మృతికి సంతాప సూచకంగా కమిటీ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.కార్యక్రమంలో మేకల రవి( ఆంధ్రజ్యోతి), బంధ రవీందర్ (నమస్తే తెలంగాణ),పుల్ల రవి (సాక్షి ),మ హ్మద్ దస్తగిరి( అక్షరం),కొలుపుల రవి (దిశ)సుంకరి శ్రీనివాస్ (ప్రజాపక్షం), నాసగొని శ్రీనివాస్ (ప్రజా దర్బార్ ),మోదుగు శ్రీనివాస్ (వార్త), రాసమల్ల రాజు (ఆంధ్ర ప్రభ), చింతకింది కృష్ణమూర్తి (నవతెలంగాణ),చిట్యాల స్వామి (వెలుగు), ఇమ్మడిశెట్టి శివరామ్ (మెట్రో), బొల్లం రంజిత్ (ప్రజా జ్యోతి), రాసమల్ల మల్లేష్ ( ఎస్ ఎస్ టి వి ),దుబ్బాక అజిత్ ( పల్లెవాణి), చెరుకు జగన్ ( జనం సాక్షి) తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయు డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**భూపాల్ పల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,మార్చి 5.:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ ఆధ్వర్యంలో ఐజేయు డైరీని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారికి భూపాలపల్లి ఐజేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పుష్ప గుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు .అనంతరం జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పదుగుంటల అనువైన స్థలంతో పాటు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు.

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తానే స్వయంగా ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలంతో పాటు నిధులు మంజూరు చేసి అన్ని అంగులతో కూడిన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది .అదేవిధంగా జిల్లాలోని 11 మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు స్వచ్ఛందంగా ఇంటి స్థలాలు రాని వారు వారి పేర్లను అందిస్తే స్థలాలు మంజూరు చేసే దిశగా ప్రయత్నం చేస్తానని, ఐజేయు నాయకులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామి ఇవ్వడం జరిగింది.ప్రెస్ క్లబ్ భవనం పూర్తి నిర్మాణాన్ని చేపడతానని ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించడం జిల్లాలో ఇళ్ల స్థలాలు రాణి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పడంతో భూపాలపల్లి జిల్లా ఐజేయు నాయకులు ఎమ్మెల్యే సత్యనారాయణ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ శ్రీనివాస్ గారితో పాటు ఐజేయు జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, టెంజు జిల్లా అధ్యక్షుడు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం అద్యకుడు చంద్రశేఖర్, రజిని కాంత్ ,

చిట్యాల అధ్యక్షుడు రాము, ఐలయ్య యాదవ్,ర మేష్ ,చిరంజీవి,సట్ల మురళి,శ్రీ శైలం,మూర్తి, రాళ్ళబండి శ్రీనివాస్, యాంసాని రాజు, చారి, భూర రమేష్, సమ్మయ్య గౌడ్ ,సారంగపాణి, బుర్ర రమేష్ బత్తుల మల్లేషం, రాంముర్తి, తొ పాటు జిల్లాలోని 11 మండలాలకు చెందిన ఐజేయు నాయకులు,జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డుకి మరమ్మత్తులు జరిపించండి



**శాయంపేట మార్చి 5 ప్రజాజ్యోతి:** మండలంలోని రాజుపల్లి సాధనపల్లి మీదుగా సూర్యనాయక్ తండా వరకు వేయవలసిన బీటీ రోడ్డును గత ఐదు సంవత్సరాలుగా కంకర వేసి వదిలేశారు. కాంట్రాక్టర్ పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు మూడు కోట్ల గిరిజన అభివృద్ధి సంస్థ ఐ టి డి ఏ ఏటూర్ నాగారం వారి నిధులతో తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి గ్రామాలకు ఉన్నటువంటి మక్కువతో మూడు కోట్ల రూపాయలను వెచ్చించగా అట్టి పనులను అసంపూర్ణంగా నిర్లక్ష్యంగా వదిలేయడంతో నిత్యం నిజాంపల్లి గంగిరెడ్డిగూడెం సాధనపల్లి కాట్రపల్లి గ్రామాలకు సంబంధించిన ప్రజలు ప్రతి చిన్న అవసరానికి కూడా మల్లంపల్లి గ్రామానికి వెళుతూ ఉంటారు.ఈ క్రమంలో అసంపూర్ణంగా వదిలేసిన రోడ్డు వల్ల ప్రజలు ప్రమాదాలు గురవుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా పాలకులు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టిని కేంద్రీకరించి ఈ రోడ్డు పనులను అతి త్వరగా పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని స్థానిక ప్రజలు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ కాట్రపల్లి ఉపసర్పంచ్ అజ్మీర జాయ్ వాంకుడోతు బాబు సింగ్ సుధాగాని బిక్షపతి గిడ్డమారి శ్రీనివాస్ సంగాల మధు థామస్ ఎలీషా తరాల తిరుపతి వివిధ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## భూ సమస్యలపై తహసీల్దార్లతో సమీక్ష సమావేశం



జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

**భూపాలపల్లి బ్యూరో మార్చి 5 (ప్రజా జ్యోతి):** మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశపు హాలులో ధరణి, సిఎం ప్రజావాణి, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల కల్పన తదితర అంశాలపై తహసిల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి భూ సమస్యల పరిష్కారంలో ఫైళ్ల నిర్వాహణలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. పెండింగ్ ఉన్న ధరణి ఫైల్స్ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సందర్భంగా గన్ పూర్ తహసీల్దార్ మురళీధర్ కు షోకాజ్ జారీ చేయాలని చెప్పారు. సీఎం ప్రజావాణి నుండి మన జిల్లాకు 64 దరఖాస్తులు రాగా వాటిలో 6 పరిష్కరించామని, మిగిలిన 58 ఫిర్యాదులు రానున్న సోమవారం వరకు పరిష్కరించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. దరఖాస్తు దారునికి లిఖిత పూర్వకంగా సమస్య పరిష్కార స్వభావాన్ని తెలియ చేయాలని చెప్పారు. ప్రతి వారం సి ఎం ప్రజావాణి, అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించబడిన అంశాలపై నివేదికలు ఇవ్వాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి ఆర్డీఓ మంగీలాల్ అన్ని మండలాలు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన ఎంపిపి కందగట్ల కళావతి



**సంగెం, మార్చి 5,(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని సంగమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఎంపీపీ కందగట్ల కళావతి చేతుల మీదుగా సంగమేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాల గోడ పత్రిక కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కందగట్ల నరహరి మాట్లాడుతూ మండల కేంద్రంలోని సంగమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఈనెల మార్చి 5 నుండి 8వ తారీకు వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని, మార్చి 8 తారీకు మహా శివరాత్రి రోజున రాత్రి శివపార్వతుల కళ్యాణం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాశివుని కృప, ఆశీస్సులు ఉండాలని ఆలయ ప్రాంగణంలో రాత్రి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని వాటికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, ఉపాధ్యక్షులు మునుకుంట్ల కోటేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆగపాటి రాజు, శరత్, రాజకుమార్, కమిటీ సభ్యులు గుండేటి బాబు, మెట్టుపల్లి రమేష్ కోడూరు సదయ్య పులి వీరస్వామి సాంబయ్య, అప్పే నాగార్జున శర్మ, నల్ల తీగల రవి, అప్పల కవిత, లవ కుమార్, మనోహర్, లక్ష్మీనరసయ్య, ఏలియా, చిన్ని, గుండెటి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణకై బాలబాలికలు కరాటి లాంటి శిక్షణ పొందాలి: సినీహీరో సుమన్

కోదాడ టౌన్ మార్చి 5 ( ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలో గల సాలర్జింగ్ పేట కు చెందినషేక్ అఫ్సర్సిద్దిక షేక్ అప్సన మరియు కొమరబండకు చెందిన బాడిస అలేఖ్య వీరు ఖమ్మంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ వర్తక సంఘం భవనంలో సుమన్ షోటోకాన్ కరాటే




అకాడమీ ఫౌండర్ జల్లెల శ్రీనివాసరావు కరాటే గ్రాండ్ మాస్టర్ నిర్వహించిన సినీ హీరో సుమన్ చేతుల మీదుగా బెల్ట్ అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా సినిమా హీరో సుమన్ మాట్లాడుతూ ఈ కాలం బాల బాలికలకు ఆత్మ రక్షణ కొరకు కరాటి నేర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు అంతే కాకుండా కరాటే నేర్చుకోవడం వలన మానసిక స్థితి శారీరక దృఢత్వం ఆలోచనలు జ్ఞాపకశక్తి పిల్లలు చురుకుగా ఉంటారన్నారు ప్రతి ఒక్కరి తల్లి తండ్రి పిల్లలకు ఆత్మ రక్షణ అటువంటి కరాటే తైక్వాండో ఇలాంటి వాటికి ఫిజికల్ ఎడ్యుకేషన్ సంబంధించిన క్రీడలకు ప్రధాన తీస్తూ చదువులలో రాణించే విధంగా చొరవ తీసుకోవాలని వారన్నారు ఈ సందర్భంగా బ్లాక్ బెల్ట్ సాధించుటకు శిక్షణను అందించిన మాస్టర్ సుల్తాన్, వెంకటేశ్వర్ల కు అభినందనలు తెలియజేశారు.

## కరెంట్ లేని అంగన్వాడీలో సీసీ కెమెరాల ఏర్పాట

### పౌష్టికాహారం అందించాలి

అడ్డగూడూరు మార్చి 5 ప్రజా జ్యోతి న్యూస్:
అడ్డగూడూరు మండల కేంద్రం లో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ గత నెలలుగా అడ్డగూడూరు మండల





వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని అంగన్వాడీ కేంద్రాలలో కనీసం పప్పు పాలు ఎగ్స్ రానటువంటి పరిస్థితి కనబడుతోంది పూర్తి స్థాయిలో ఎస్ఎఫ్ఐ గా సర్వే చేసిన విషయంలో కొన్ని గ్రామాలలో ఉన్నటువంటి అంగన్వాడీ సెంటర్లో కనీసం ఇప్పటివరకు కరెంటు కూడా లేదు ఫ్యాన్లు కూడా తిరగని పరిస్థితి కనపడతా ఉంది ఉన్నతాధికారులు మండలాలను పట్టించుకోకపోవడం అంగన్వాడి సెంటర్లో కనీస వసతులు కల్పించడంలో సిపిడివో పూర్తిగా విఫలమైందని అన్నారు కానీ ప్రభుత్వం మాత్రం అంగన్వాడీ కేంద్రాలలో సీసీ కెమెరాలు పెట్టడం ఎలా సాధ్యమైతదో ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ప్రభుత్వం పూర్తిగా ఆలోచన చేయాలని అన్నారు తక్షణమే ఉన్నతాధికారులు అన్ని అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలకి గర్భిణీలకు పూర్తిగా పౌష్టికాహారం అందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## గుండె చికిత్స కు సంబందించిన మందులకు 7000,రూ,ఆర్థిక సహాయం అందజేసిన పోలిశెట్టి ఫాండేషన్ చైర్మన్ అనిల్ కుమార్


భువనగిరి,మార్చ్ 5(ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణం లో అర్బన్ కాలనీకీ 16 వ వార్డ్ లో నిరు పేద కుటుంబానికి చెందిన ఎండీ బాబా ఆరోగ్యం,బాగలేక గుండెకు సంబందించిన చికిత్స చేయించు కోవడంతో అతడికి, టాబ్లెట్స్, కొనుగోలు చేయలేని పరిస్థితి ఉ ఒడడం తో విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి, పరామర్శించి మానవతా, దృక్పధం తో పొలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 7.000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ అనిల్ మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయం చేయడం నా అదృష్టం



గా భావిస్తున్నట్లు తెలిపారు.మరియు వారి కుటుంబ సభ్యులకు భవిష్యత్ లో అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా,ఇబ్బందులు ఎదుర్కుంటున్న సమయం లోఅనిల్ కి చెప్పగా వారే స్వయంగా మా ఇంటికి వచ్చి మందులకి ఆర్థిక సహాయం చేయడం చాలా,గొప్ప విషయమని,గతం లో కూడా ఆర్థికంగా,సహాయం చేసాడని మమ్మల్ని ఆదుకున్న అనిల్ వారి కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని,మనసారా దీవించారు.

## పెండింగ్ పనులు ప్రారంభించాలని కమిషనర్ ను కోరిన బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు

భువనగిరి,మార్చ్ 5(ప్రజాజ్యోతి )
బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మరియు కోఆప్షన్ నెంబర్లు కలిసి భువనగిరి,పట్టణంలో గతంలో,మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి,మంజూరు చేయించిన వివిధ వార్డులలో సిసి రోడ్లు,మరియు అండర్ గ్రౌండ్,డ్రైనేజీలు మరియు పార్కులను,నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం పనులను ఆపివేయడం జరిగింది. కావున ఆ పనులను వెంటనే ప్రారంభించాలని,భువనగిరి మున్సిపల్,కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చి కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



అదేవిధంగా, కొన్ని రోజులలో శివరాత్రి, మరియు రంజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా,వివిధ ఆలయా లలో,మరియు మసీదులలో, లైట్లు,మరియు పారిశుద్ధ పనులను చేయాలనీ కమిషనర్ ని కోరడం జరిగిందని అన్నారు.

## బహుజన మహాసభను విజయవంతం చేయండి

### యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సింహాద్రి యాదవ్

తుంగతుర్తి మార్చి 5 (ప్రజా జ్యోతి)
బహుజన రాష్ట్ర మొదటి మహాసభను విజయవంతం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ మెంతబోయిన సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. తుంగతుర్తి మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో దళిత బహుజన విప్లవోద్యమ నిర్మాత కామ్రేడ్ మారోజు వీరన్న స్తూపం వద్ద మహాసభలకు సంబంధించి బహుజన మహాసభ రాష్ట్ర నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సూర్యాపేట పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న పబ్లిక్ ఫంక్షన్ హాల్ లో మార్చి 10న బహుజన రాష్ట్ర మొదటి సభ జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులతో పాటు మంత్రి సీతక్క హాజరు కానున్నారని వెల్లడించారు. మారోజు వీరన్న రూపొందించిన కులవర్గ సిద్ధాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకొని ఐడెంటిటీ, ఫెడరేషన్, కాన్ఫిడరేషన్ అనే మూడు అంచల నిర్మాణ పద్ధతిలో బహుజనులను ఐక్యం చేసి రాజ్యాధికారాన్ని సాధించే లక్ష్యంతో బహుజన మహాసభను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇట్టి సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నార బోయిన



వెంకట్ యాదవ్,బుడిగె మల్లేష్ యాదవ్ బత్తుల వెంకన్న, మాంద్ర మల్లయ్య యాదవ్,జిల్లా నాయకులు పగలగాని సాగర్,గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వదలగాని సుదర్శన్.వర్దేల్లి రాము, తొట్ల శంకర్, ఓర్సు ఎల్లయ్య, ఉప్పుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లంబాడాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను విజయవంతం చేయండి

### ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జయపాల్ నాయక్

తుంగతుర్తి మార్చి 5 ( ప్రజా జ్యోతి)
ఈ నెల 1%వా%వ తారీఖున మండల కేంద్రంలో ని సిరి



ఫంక్షన్ హాల్లో జరగబోయే శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలనీ రాష్ట్ర అధ్యక్షుడు జయపాల్ నాయక్ పిలుపునిచ్చారు.
మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట జయంతి వేడుకలను పురస్కరించుకొని గిరిజన సంఘం నాయకులతో కలిసి చలో తుంగతుర్తి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జయపాల్ నాయక్ మాట్లాడుతూ...అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం వారు చేసిన కృషి గొప్పదనీ ఆయన సేవలు కొనియాడారు. తన ప్రజలను బయట ప్రపంచం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంతు సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు. బంజారాలకు స్ఫూర్తి ప్రదాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి విశ్వవ్యాప్తంగా ఉన్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని అన్నారు.మొట్ట మొదటి సారిగా మండల కేంద్రంలో జరుగుతున్న ఈ జయంతి కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గిరిజనులు, ప్రజాప్రతినిధులు,గిరిజన ఉద్యోగులు, యువతి, యువకులు ఇతర ప్రజాప్రతినిధులు, బంజారా కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షులు అంబటి రాములు, ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నాగు నాయక్, జిల్లా అధ్యక్షులు వెంకన్న నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు సోమ్లా నాయక్, జిల్లా నాయకులు ధారాసింగ్, వెంకన్న, కిషన్ నాయక్, నూతనకల్ అధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్, తిరుమలగిరి అధ్యక్షుడు కిట్టు నాయక్,తో పాటు సీనియర్ నాయకులు హేమ నాయక్, ధారాసింగ్,లింగ నాయక్ తదితర గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 14న ఢిల్లీలో జరిగే మహా పంచాయతీ జయప్రదం చేయాలి

ఆలేరు, మార్చి 5, (ప్రజాజ్యోతి):
నాలుగు సంవత్సరాల క్రితం రైతాంగానికి మోడీ ఇచ్చిన హామీలలో ముఖ్యమైనది రైతులు పండించిన పంటలకు




కనీస మద్దతు ధర చట్టం తీస్తానని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం రైతు వ్యతిరేక విధానాలలో భాగమేనని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్, ఏ ఏ కె ఎమ్ ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చీర బోయిన రాజయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ప్రజాసంఘాల జనరల్ బాడీ సమావేశం ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సమగ్ర రుణమాఫీని అమలు చేయాలని, విద్యుత్తు ప్రైవేటీకరణ చేయవద్దని, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ సరిహద్దులో రైతులు చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేయడంలో భాగంగా రైతులపై తీవ్రమైన నిర్బంధాన్ని ఘోరమైన ధమలకాండను ప్రయోగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తున్న రైతులపై మోడీ ప్రభుత్వం, హర్యానా ప్రభుత్వం రైతులపై రబ్బర్ బుల్లెట్ల పేరుతో కాల్పులు జరిపి శుభకరం సింగ్ అనే యువరైతును కాల్చి చంపారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక, రైతు విధానాలను వ్యతిరేకిస్తూ మల్టీ నేషనల్ కంపెనీలకు బడా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసి దేశ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం), ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సంయుక్తంగా ఈనెల 14న ఢిల్లీ రామ్ లీలా మైదానంలో మహా పంచాయతీ కార్యక్రమాన్ని తలపెట్టిందని, ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ సీత, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఇక్కిరి కుమార్, శికిలం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పీఆర్‌లోకి హౌసింగ్..?

**-శాఖ పునఃనిర్మాణం లేనట్టే...**
**-అందుబాటులో ఉన్న ఇంజినీర్ల వివరాలు కోరిన సీఎం**
**-పంచాయతీరాజ్ ఇంజినీర్లే ఎక్కువ ఉన్నారని కలెక్టర్లు**
**-ప్రస్తుతం ఆర్అండ్ బీలో ఉన్న గృహ నిర్మాణం**
**-త్వరలోనే పీఆర్ కు మార్చనున్న ప్రభుత్వం**

నిడమనూరు,మార్చి05(ప్రజాజ్యోతి):
గృహ నిర్మాణ శాఖ సొంతంగా ఉండే అవకాశాలు లేనట్టు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆర్అండ్ బీలో విలీనమైన ఈ సంస్థను త్వరలో పంచాయతీరాజ్ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. త్వరలోనే మార్చాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. ఆర్అండ్ బీలో తగినంత మేరకు సిబ్బంది లేకపోవడం, మండలస్థాయిలో ఇంజినీర్లు లేకపోవడం కారణంగానే హౌసింగ్ను పంచాయతీరాజ్ కి మార్చాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. గృహ నిర్మాణ సంస్థను తిరిగి పున:నిర్మాణం చేస్తారని భావించారు. దీనిపై సదరు మంత్రి కూడా కొంత క్లారిటీ ఇచ్చారు. కానీ, అనూహ్యంగా ఈ నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మార్చుకున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం సమీక్షలో విలీన ప్రక్రియను మార్చే అంశాలపై అధికార యంత్రాంగానికి సూచనలు ఇచ్చారు. జిల్లాల నుంచి వివరాలు కోరడంతో.. కలెక్టర్ల నుంచి కూడా ఇదే ప్రతి పాదన వచ్చింది.
గృహ నిర్మాణ శాఖ ప్రస్తుతం ఖాళీ అవుతున్నది. ఏండ్ల నుంచి ఉద్యోగాల భర్తీప్రక్రియ లేకపోవడంతో ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ వస్తుంది. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 61 ఏండ్లకు పెంచడంతో.. హౌసింగ్ డిపార్ట్మెంట్ కొంతమంది ఉద్యోగులు మిగిలారు. దాదాపు 500 మంది వరకు ఈ డిపార్ట్మెంట్లో సిబ్బంది పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువ శాతం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. మిగిలి ఉన్న రెగ్యులర్ ఉద్యోగుల్లో అంతా రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నవారే వయోభారం,అనారోగ్య సమస్యలతో బాధప డుతున్నారు. అంతేకాకుండా మార్చి నుంచే పదవీ విరమణ కూడా మొదలవుతున్నది. ఈనెలాఖరులో దాదాపు 16 మంది వరకు రిటైర్మెంట్ అవుతున్నారు. ఈ ఏడాదిలోగా 70 శాతం మంది రెగ్యులర్ ఉద్యోగులు ఖాళీ అవుతున్నారు. దీంతో కొత్తగా నియామకాలు చేసేందుకు ప్రభుత్వం కూడా ఇంట్రెస్ట్ చూపించడం లేదు. నిజానికి, 2023, జనవరి వరకు సొంతంగా ఉన్న గృహ నిర్మాణ శాఖను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్అండ్ బీలో విలీనం చేసింది. ఈ శాఖలో ఎలాంటి కార్యక్రమాలు లేవని, గృహ నిర్మాణాన్ని ఇతర శాఖలు చేపడుతుండటం తో హౌసింగ్ డిపార్ట్మెంట్ ను మూసివేసినట్లు జీవో ఇచ్చింది. శాఖలోని గృహనిర్మాణ సంస్థ, రాజీవ్ స్వగృహ, దక్కన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ల్యాండ్ హోల్డింగ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏలాంటి కార్యక్రమాలు లేవని నిర్ధారించిన అప్పటి ప్రభుత్వం విలీన ప్రక్రియను పూర్తి చేసింది. తాజాగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను పున:నిర్మాణం చేస్తుందని భావించారు.
ఇందిరమ్మ ఇండ్ల పథకం పేరుతో ఇండ్లు నిర్మాణం చేసేందుకు ఇటీవల ప్రకటించారు. అయితే, సొంత జాగా ఉండి, ఇంటి నిర్మాణం చేసుకునేవారికి నేరుగా నగదు బదిలీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నది. విడుతల వారీగా లబ్దిదారులకు నిధులు విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో హౌసింగ్ డిపార్ట్మెంట్ ను మళ్లీ స్వయం ప్రతిపత్తి ఉండే శాఖగా మారుస్తారని భావించారు.
ప్రస్తుతం నిర్మాణ బాధ్యతలు లేకపోవడం కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండటంతో.. గృహ నిర్మాణ శాఖకు పెద్దగా బాధ్యతలు లేవని ప్రభుత్వం భావిస్తున్నది. దీంతో అందుబాటులో ఉన్న ఇంజినీర్లు ఈ పర్యవేక్షణ బాధ్యతలు తీసుకుంటే సరిపోతుందని అంచనా వేశారు. దీనిలో భాగంగానే రాష్ట్రం మొత్తంగా ఇంజినీర్లు ఉన్న పంచాయతీరాజ్ శాఖను ఎంచుకున్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ బిలో ఉన్నప్పటికీ.. చాలా మండలాల్లో ఏఈలు లేరు. నాలుగైదు మండలాలకు ఒక ఏఈ ఇంచార్జీగా ఉన్నారు. దీంతో ఇండ్ల పథకం పర్యవేక్షణ ఇబ్బందిగా మారుతుందని ప్రభుత్వం గుర్తించింది. దీనిలో భాగంగానే ఇటీవల సీఎం రేవంత్.. దీనిపై రాష్ట్రం నుంచి వివరాలు అడిగారు. చాలా జిల్లాల నుంచి పంచాయతీరాజ్ కు అప్పగించాలని ప్రతిపాదన వచ్చింది. పంచాయతీరాజ్ లో ప్రస్తుతం మండలాల వారీగా ఇంజినీర్లు ఎక్కువగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించేందుకు ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే త్వరలోనే అర్ అండ్ బీలో ఉన్న గృహ నిర్మాణ సంస్థను పం చాయతీరాజ్ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

## లోక్ సభ ఎన్నికల్లో వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 05(ప్రజాజ్యోతి):
జిల్లాలోని లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సీనియర్ సిటీజేన్స్ కి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం గతంలో 80 సంవత్సరాల వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించిందని ఇప్పుడు ఎన్నికల నిబంధన 27-ఏ క్లాజ్ (ఇ) ని సవరించి ఫామ్ 12 డి ద్వారా 85 సంవత్సరాల పై బడిన వారికి అవకాశం కల్పించిందని అర్హులైన వృద్ధులు హోమ్ ఓటింగ్ వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు.



## జాగృతి విద్య సంస్థల చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి కు ఘన సన్మానం

భువనగిరి,మార్చ్ 5ప్రజాజ్యోతి
తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు,పీజీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్



రాష్ట్ర అధ్యక్షులు గా డా.బొజ్జ సూర్య నారాయణ రెడ్డి ఎన్నికైన సందర్భంగా జాగృతి కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన,సభ లో కళాశాల అధ్యాపక బృందం, వారిని,శాలువాలతో సత్కరించి పూలబొకే తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా.బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతు తనపైన పెట్టిన బాధ్యతను,సమర్థ వంతంగా నిర్వహించి,విద్యా రంగంలో ని పలు సమస్యలను పరిష్క రిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ,మణిపాల్ రెడ్డి అకాడమిక్ కో ఆర్డినేటర్ నవీన్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ లో బకాయి నిధుల మంజూరి కోసం మాజీ సర్పంచ్ ల వినతి


రాజాపేట మార్చి 5 (ప్రజా జ్యోతి)
ప్రజావాణి ప్రగతిభవన్ లో మంగళవారం సర్పంచుల పెండింగ్ బిల్లుల విషయమై ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని మరియు 15 కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రగతి పవన్ నోడల్ అధికారి దివ్యలను



కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి తో చర్చించి త్వరలో దశలవారీగా విడుదల చేస్తామని అధికార ప్రకటన ఇప్పిస్తామని సర్పంచులు ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని సూచించినారు. ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర కమిటీ నుంచి సుర్వి యాదయ్య గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గుంటి మధుసూదన్ రెడ్డి రాజారాం గౌడ్ ముధోల్ హరి నాయక్ జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నాయకులు జన్మదిన వేడుకలు


ఆలేరు మార్చి 5, (ప్రజాజ్యోతి):
బిజెపి సీనియర్ నాయకుడు కటకం రాజు పుట్టినరోజు సందర్భంగా



మంగళవారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కటకం రాజుకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, అనిత రెడ్డి, ఎనగందుల రమేష్, వడ్డేమాన్ నరేందర్, సుంకరి సృజన్, ఆయిలీ సందీప్, కటకం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## కిశోర బాలికలకు అవగాహన సదస్సు

రాజాపేట మార్చి 5 (ప్రజా జ్యోతి)
మార్చి 8 జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున రాజాపేట మండలంలోని నెమిల గ్రామంలో ఉన్నత పాఠశాల కిశోర బాలికలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు లింగ వివక్షత పై, భ్రూణ హత్యలపై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు . బాలికలపై



లైంగిక దాడులు జరిగినప్పుడు వారు హెల్ప్ లైన్ నంబర్లకు ఫోన్ చేసి వారి సహాయం తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు పద్మ, శోభారాణి, విజయలక్ష్మి, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ఇంత నిర్లక్ష్యమా?

- ప్రారంభానికి నోచుకోని గ్రంథాలయం
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాఠకులు





**రుద్రూర్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలో రూ.35 లక్షలతో నూతన గ్రంథాలయాన్ని నిర్మించారు. కానీ ఈ గ్రంథాలయం ప్రారంభానికి నోచుకోలేదని, దీనికి గుత్తే దారుని వైఫల్యమే కారణమా?.. అని స్థానిక ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. రుద్రూర్ గ్రామంలోని గాంధీ చౌక్ వద్ద అద్దె భవనంలో గ్రంథాలయాన్ని కొనసాగిస్తున్నారు. ఈ అద్దె భవనం ఇరుకుగా ఉండడంతో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. నూతన గ్రంథాలయం నిర్మించి కూడా ఇంకా ప్రారంభానికి నోచుకోవడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. గ్రంథాలయాన్ని ప్రారంభించడానికి ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించాలని స్థానిక ప్రజలు, గ్రంథాలయ పాఠకులు కోరుతున్నారు.

# కట్టారు.. వదిలి పెట్టారు..

- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం
- ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించేదెన్నడో?



**రుద్రూర్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి) :** హవ్వా నవ్విపోదురు గాక.. కట్టారు.. వదిలి పెట్టారు.. రుద్రూర్ మండల కేంద్రంలో ఎస్ డిఎఫ్ నిధులు 10 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని నిర్మించారు. కానీ ఇంకా ఈ ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభానికి నోచుకోలేదు. ఈ ఆరోగ్య ఉప కేంద్రం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరోగ్య ఉపకేంద్రం తాళం పగులగొట్టి ప్రతిరోజు కొంత మంది వ్యక్తులు మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పుడున్న ఆరోగ్య ఉపకేంద్రాన్ని అద్దె భవనంలో కొనసాగిస్తున్నారని, అద్దె భవనం ఇరుకుగా ఉండడంతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

# గృహ జ్యోతిని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 05 :** నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపడానికే గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని సాటపూర్ గ్రామంలో గృహజ్యోతి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి పూలమాల శాలలతో సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నాలుగు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తుంది అన్నారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమీ లేదని, పథకాలను మాత్రం ప్రజలకు అందించలేదని అన్నారు. గృహ జ్యోతిలో 200 యూనిట్ల లోపు విద్యుత్తును వినియోగించుకోవాలని, విద్యుత్తును వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. గ్రామాలలో రాబోయే వేసవికాలంలో త్రాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే రోజుల్లో ధరణిలో ఉన్న భూ సమస్యలను కూడా తాహాసిల్దార్ ఆధ్వర్యంలోని రిజిస్ట్రేషన్ కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్ ఎల్ రాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సాయ రెడ్డి, మాజీ సర్పంచ్ లు జావిదోద్దీన్, శనిగరం సాయరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, లచ్చువార్ నితిన్, రాకేష్, శ్రీకాంత్, సద్దాం, రవి, కిరణ్, కృష్ణ, శంషాద్దీన్, మండల జిల్లా కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# భీంగల్‌లో బీఆర్ఎస్‌కు బీటలు

త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్న ముఖ్య నేత?




**భీమ్ గల్ మార్చి 5 (ప్రజాజ్యోతి)** గతంలో మున్సిపల్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ గెలుపు కోసం క్రియా శీలక పాత్ర పోషించినటువంటి పట్టణానికి చెందిన బీయర్ఎస్ ముఖ్య యువనేత కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు సన్నాహాలు ముమ్మరం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.అంతే కాకుండా ఇతను మాజీ మంత్రి ,ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి ,అతని తమ్ముడు అజయ్ రెడ్డికి అత్యంత సన్నిహితుడే కాకుండా కుటుంబ సభ్యుడిలా మేదిలేవాడు. ఇలాంటి యువ నాయకుడు పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరడం భీంగల్ బీఆర్ఎస్ కు భారీ షాకేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు . కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన నుండి ఆ నేత కాంగ్రెస్ లోనే చెరెందుకు సుముఖంగా ఉండడమే ఇందుకు కారణమని తెలిసింది .ఇదిలా ఉండగా ఈ యువ నేత తన అనుచర ఘనం సూమరు 100 మంది తో కాంగ్రెస్ పార్టీ లో చెరెందుకు అన్ని సన్నాహాలు పూర్తి అయినట్లు తెలిసింది. ఈ యువ నేత ఆగమానానికి కాంగ్రెస్ స్థానిక నాయకులు అభ్యంతరం తెలపక పోగా సామాజిక వర్గం ప్రాతిపాధికనా అధిష్టానం ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది.వచ్చే పార్లమెంట్ ఎన్నికలే టార్గెట్ గా బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, జిల్లా పార్టీ ప్రెసిడెంట్ మానాల మోహన్ రెడ్డి లు పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఈ బీయర్ఎస్ ముఖ్య నేత గత ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించి ప్రచారం నిర్వహించాడని ఇతనిని వదులుకోవద్దని అనుకుంటున్నట్లు వినికిడి.సామాజిక వర్గానికి చెందిన ఈ నాయకుడు కాంగ్రెస్ లో చేరడం . పట్టణం లో అదే సామజిక వర్గం అధిక ఓట్లు కలిగి ఉండడం కొన మెరుపు.ఈ నేత చేరికతో కాంగ్రెస్ కు భారీగా లబ్ది చేకూరానుందని స్థానికులు భావిస్తున్నారు.

# ఆరు గ్యారంటీల అమలు దిశగా కాంగ్రెస్ పాలన


- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**నవీపేట , ప్రజాజ్యోతి , మార్చ్ -5 .** ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజానికానికి ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆరు గ్యారంటీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. నవీపేట మండల కేంద్రంలో మంగళవారం గృహాజ్యోతి పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రారంభం కాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపుదల చేయగా నేడు 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు సదుపాయం అమలులోకి తెచ్చిందన్నారు. ఈ పథకాల్లో అర్హులెవరు తప్పిపోకుండా సంబందిత అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తును పొదుపుగా వినియోగించుకుంటూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ లో పరమితి పెంచినందున ప్రయివేటు ఆసుపత్రుల్లో ఇష్టానుసారంగా బిల్లులు వేస్తె ఉపెక్షించేది లేదని ప్రభుత్వ నిబంధనల మేరకే చెల్లింపులుంటాయనేది గమనించాలన్నారు. గత కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పులపాలు కాగా నేడు ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకుంటూ సంక్షేమ పథకాల అమలుకు తీవ్రంగా కృషి చెయ్యవలసిన పరిస్థితి నెలకుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస రావు, ఏఈ ప్రవీణ్, ఎండివో నాగనాథ్ ,ఎమ్మార్వో నారాయణ, కాంగ్రెస్ నాయకులు గడుగు గంగాధర్, శ్రీనివాస గౌడ్, మోస్రా సాయరెడ్డి, కిషన్ రావు, నర్సింగ్ రావు, రాజెందర్ గౌడ్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి కథనానికి స్పందన

- త్రాగు నీరు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు


ప్రజాజ్యోతి
02 Mar 2024 - Page 1
సారూ..
జర ఇదర్ దేకో....
- త్రాగు నీరు రాకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు...
- చాలా చోట్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు...
- నిద్రమత్తులో గ్రామ పంచాయతీ అధికారులు, ప్రత్యేక అధికారి, మిషన్ భగీరథ అధికారులు.....



**రుద్రూర్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని 10 వ వార్డులో గత 20 రోజుల నుండి త్రాగు నీరు రాకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత నాలుగు రోజుల క్రితం ప్రజా జ్యోతి దినపత్రికలో "సారూ.. జర ఇదర్ దేకో".. నిద్ర మత్తులో గ్రామ పంచాయతీ అధికారులు, ప్రత్యేక అధికారి, మిషన్ భగీరథ అధికారులు.. అనే ప్రచురితమైన వార్త కథనానికి అధికారులు స్పందించి పైప్ లైన్ లికేజీలకు మరమ్మతులు చేయించారని, 10 వ వార్డులో త్రాగు నీరు అందడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సొంత గూటికి జైపాల్ రెడ్డి

- బడా నేతలతో రహస్య చర్చలు
- రేపో మాపో ఏఐసీసీ పెద్దలతో భేటీ
- పట్టుకోసం పావులు కదుపుతున్న కాంగ్రెస్



**బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చ్ 5** ఏడూ సార్లు శాసనసభకు నాలుగు సార్లు పార్లమెంటుకు ఎన్నికైన దివంగత కాంగ్రెస్ నేత ఎం. బాగారెడ్డి తనయుడు జైపాల్ రెడ్డి గతంలో కాంగ్రెస్ ని వీడి బీజేపీలో చేరటం జరిగింది.గత కొంత కాలం బీజేపీ ఎంపీ స్థానం ఆశించి పార్లమెంట్ లో విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు.అయితే బీజేపీ పార్టీ జైపాల్ రెడ్డి కి మొండిచేయి చూపించి .బి ఆర్ యస్ పార్టీ ఎంపీ బి బి పాటిల్ బీజేపీ తీర్థం పుచ్చుకుని టికెట్ తెచ్చుకోవటంతో జైపాల్ రెడ్డి నిరాశ చెందారు.బి ఆర్ యస్ గ్రాఫ్ రోజు రోజుకి పడిపోతుండటంతోనే బీజేపీ తో లోపాయకారి ఒప్పందంతోనే జరిగినట్టు రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది.అందులో భాగంగానే బి బి పాటిల్ కి బీజేపీ టికెట్ కేటాయించినట్టు చర్చించుకుంటున్నారు.గతంలో జైపాల్ రెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకోవటంతో జహీరాబాద్ అసెంబ్లీ స్థానంలో సరైన నాయకత్వం లేకపోవటంతో నే జహీరాబాద్ అసెంబ్లీ చేజారిపోయిందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలిచి తీరాలని అధిష్టానం వ్యూహాలు రచిస్తోంది.నాయకులతో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచుకునేందు ఎం. జైపాల్ రెడ్డి సుముఖత వ్యక్తం చేసినట్టు సమాచారం.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ చంద్రమోహన్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 5.** బిక్కనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని మంగళవారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ సందర్శించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోని మౌలిక వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## అక్రమార్కుల గుట్టు వీడేనా.?

- సిఎంఓకు చేరిన ఆ వెంచర్ పంచాయతీ
- చక్రం తిప్పుతున్న డెవలపర్స్, ఫైనాన్షియర్స్
- రెండు రోజులుగా ఇంటలిజెన్స్ విచారణ
- అడ్డదారిలో అన్ని అనుమతులు
- వెంచర్‌లో అనునిత్యం కాపలా




**(నిజామాబాద్ బ్యూరో - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్):** నిజామాబాద్ లో భూ అక్రమాలకు పాల్పడిన అక్రమార్కులపై సిఎంఓ కన్నేసింది. కోట్ల రూపాయల విలువైన భూమిని కబ్జా చేసి బాధితులకు ఎగనామం పెట్టాలని ప్రయత్నం కొనసాగింది. హంగు హర్బాటంతో ఆర్థిక బలంతో అన్ని అనుమతులు పొందారు. చేసేదేమీ లేక బాధితులు సిఎంఓ కు చేరారు. దీంతో సిఎంఓ ఆదేశాల మేరకు ఇంటలిజెన్సు వర్గాలు రంగంలోకి దిగాయి. గత రెండు రోజులుగా విచారణ కొనసాగుతుంది. ఇంటలిజెన్సు వర్గాలు ఆరా తీయడంతో బాధితులకు న్యాయం జరుగుతుందా.? లేదా వేచి చూద్దాం. ఇంతకీ ఈ కథ కమామిషు ఏమిటో చూద్దాం.

**ఇదీ సంగతి..**

నిజామాబాద్ నగర పరిధిలోని మాధవ నగర్ బైపాస్ రోడ్ లో వెలిసిన రియల్ ఎస్టేట్ వెంచర్ లో ప్లాట్లు కొను"గోల్ మాల్" చేసి సుమారు 68 మంది బాధితులకు డెవలపర్స్, ఫైనాన్సియర్స్ కలిసి కుచ్చు టోపీ పెడుతున్నారు. డెవలపర్స్ కు ఫైనాన్స్ ఇచ్చిన కొందరు బడా బాబులు ఆ భూమిని సెక్యూరిటీ కింద తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని అమాయకులను నట్టేట ముంచుతున్నారు. ముందుగా జేజే డెవలపర్స్, పట్టేదారుల నుంచి సర్వే నెంబర్: 265, 268 పాంగ్రా (బి) రెవెన్యూ శివారుతో పాటు డిచ్పల్లి మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామ శివారులోని సర్వే నెం. 1248/2 సుమారు ఎ|| 16-20 గుంటల భూమిని కొనుగోలు చేశారు. 60 శాతం మేర నగదు పట్టేదారులకు చెల్లించారు. ఆ తరువాత మరో రూ.14 కోట్ల పెట్టుబడి పెట్టాల్సి ఉండగా, ఫైనాన్షియర్ల ను ఆశ్రయించారు. జే జే డెవలపర్స్ కు 14 కోట్ల రూపాయలు ఫైనాన్స్ ఇచ్చిన నలుగురు వ్యక్తులతో పాటు వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్ యజమానులు సెక్యూరిటీ కింద ఆ భూమిని తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అయితే గత 4 ఏళ్ల క్రితమే జే జే డెవలపర్స్ ఆ భూమిని ప్లాట్లుగా అభివృద్ధి చేసి అమ్మకాలు జరిపారు. ఇందులో సుమారు 68 మంది ప్లాట్లు కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేసుకొని 90 శాతం మేరకు డబ్బులు చెల్లించారు. ఈ విషయాన్ని జేజే డెవలపర్స్, ఫైనాన్స్ ఇచ్చిన వారికి ముందే తెలపగా, వారు సమ్మతించినట్లు తెలిసింది. ప్లాట్లు కొనుగోలు చేసిన వారు చెల్లించిన డబ్బులతో పాటు ఫైనాన్సియర్స్ ఇచ్చిన డబ్బులను భూ యజమానులకు ఇచ్చామని, త్వరలోనే ఫైనాన్సియర్స్ తో మాట్లాడి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని డెవలపర్స్ కాలయాపన చేస్తూ వచ్చారు.

**ఇక్కడే వచ్చిన చిక్కు..**

ప్రస్తుతం ఆ భూమి విలువ సుమారు రూ.60 కోట్లకు చేరగా, ఫైనాన్సియర్స్ కుట్రలకు తెర లేపారు. డెవలపర్స్ పై ఒత్తిడి పెంచి అర్థ,అంగ బలాలను ప్రదర్శిస్తూ ఆ భూమిని స్వాధీన పరచుకొని ఫెన్సింగ్ చేశారు. ఇప్పటికే దీనికి సంబంధించి అన్ని రకాల అనుమతులు తీసుకున్నారు. కానీ బాధితులకు మాత్రం న్యాయం చేయలేదు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన భాదితులు లభోదిభో అంటున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

**సెటిల్ మెంట్‌కు స్కెచ్**

మాధవ నగర్ బైపాస్ రోడ్డులో విలువైన భూములను కొనుగోలు చేసి విల్లాలు నిర్మిస్తున్న ఓ ప్రముఖ కేబుల్ వ్యాపారి ఈ వివాదంలోకి తల దూర్చారు. ఫైనాన్షియర్స్ ఆధీనంలో ఉన్న ఆ భూమిని జేజే డెవలపర్స్ నుంచి కొనుగోలు చేసినట్లు చెబుతూ తన వద్ద పని చేసే ఓ వ్యక్తి పేరిట అగ్రిమెంట్ సృష్టించి అందులో నుంచి కొంత భూమిలో ఫెన్సింగ్ చేసి, సుమారు 20 మందికి పైగా ప్రైవేటు సైన్యాన్ని కాపలాగా ఉంచారు. ఇటీవల ఫైనాన్సియర్స్ పై దాడి చేయగా, ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసుకున్నారు. ఆ తర్వాత పోలీసులను మేనేజ్ చేసుకుని ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సెటిల్ మెంట్ లో ఆరితేరిన ఆ కేబుల్ వ్యాపారి, ఫైనాన్షియర్ తో సంప్రదింపులు జరపడంలో సఫలీకృతులయ్యారు. ఇంకేముంది ఇరు వర్గాలు ఒక్కటై పైసా పైసా కూడబెట్టి ప్లాట్లు కొనుగోలు చేసిన అమాయకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

**సిఎంఓకు చేరిన పంచాయతీ**

సుమారు రూ.60 కోట్ల విలువచేసే భూమిని కాజేసేందుకు బడా బాబులు ఆడిన దొంగాట బట్ట బయలు కాగా, ఈ వ్యవహారం కాస్త ముఖ్యమంత్రి కార్యాలయం వరకు వెళ్లినట్లు తెలిసింది. ఈ మేరకు లోతైన విచారణ చేపట్టి పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఇంటలిజెన్స్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ప్రభుత్వ ఆదేశాలతో స్పందించిన ఇంటలిజెన్స్ అధికారులు గత రెండు రోజులుగా మాధవ నగర్ బైపాస్ రోడ్డులో గల ఆ భూమిని పరిశీలించి పూర్తి వివరాలు సేకరించినట్లు సమాచారం. పట్టాదారులు, డెవలపర్స్, ఫైనాన్షియర్స్ తో పాటు ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల నుంచి ఆధారాలు సేకరించడంతో కుట్రలకు తెరలేపిన బడా బాబుల గుండెల్లో రైళు పరుగెడు తున్నాయి.

**రోడ్డును తవ్వేసారు**

ఇంటలిజెన్స్ వర్గాలు విచారణ చేపట్టడంతో రియల్ వ్యాపారుల్లో దడ మొదలైంది. ఈ వెంచర్ కు వెళ్ళే ప్రధాన రోడ్డును తవ్వేసారు. ఈ భూమిలోకి వెళ్లకుండా ఉండేందుకు రోడ్డుపై గుంతలు తవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటో తెలియాల్సి ఉంధి.

# గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్ సేకరణ

- విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ
- ప్రతి ఎంపిడిఓ, మున్సిపల్ వార్డు కార్యాలయాలో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు
- ప్రజాపాలన సాఫ్ట్ వేర్ పని తీరు పై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలి
- అర్హులైన లబ్దిదారులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- ప్రజా పాలన సేవా కేంద్రాల సాఫ్ట్ వేర్ పై జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించిన విద్యుత్ శాఖ కార్యదర్శి




**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** మార్చి -05 ప్రజా పాలన సేవ కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కొరకు అవసరమైన డాక్యుమెంట్లు సేకరించి ప్రజాపాలన సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.మెదక్ ఐడిఓసి కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదేవిధంగా మున్సిపాలిటీలలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

ప్రజా పాలన కార్యక్రమం కింద క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, తెల్ల రేషన్ కార్డు వివరాలు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.

గృహ జ్యోతి కింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేస్తున్నామని, ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకొని దరఖాస్తుదారులు, నూతన ప్రజా పాలన దరఖాస్తుల సైతం ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా సమర్పించవచ్చని ఆయన తెలిపారు.

ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్వేర్ పనితీరును రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు/తెల్ల రేషన్ కార్డు వివరాల ద్వారా ప్రజా పాలన దరఖాస్తును గుర్తించాలని, అనంతరం తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్/విద్యుత్ మీటర్ నెంబర్ మ్యాచ్ ఐతే సదరు లబ్ధిదారులను గ్యారంటీ పథకాల కింద ఎంపిక చేసామని, వివరాలు మ్యాచ్ కాని పక్షంలో మరోసారి సరైన వివరాలు నమోదు చేయాలని అన్నారు.

తెల్ల రేషన్ కార్డు వివరాలను ముందుగా వ్యాలిడేట్ చేయాలని, ముందస్తుగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారినిగా గుర్తించిన తర్వాత సదురు దరఖాస్తుదారులు అందించే గ్యాస్ కనెక్షన్ నెంబర్ వివరాలు, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు వ్యాలిడేట్ చేయాలని అన్నారు. ఒక తెల్ల రేషన్ కార్డు పై ఒక గ్యాస్ కనెక్షన్, ఒక విద్యుత్ మీటర్ కనెక్షన్ కు మాత్రమే గ్యారెంటీ పథకాలు వర్తిస్తాయని అన్నారు.

ప్రజా పాలన సేవా కేంద్రాలలో అవసరమైన మేర దరఖాస్తు లు అందుబాటులో ఉండాలని, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు పై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజాపాలన సేవా కేంద్రాలో విధుల నిర్వహణ, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదుపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని ఆయన కలెక్టర్ లకు సూచించారు.

సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా ప్రజా పాలన కేంద్రాల గురించి మాట్లాడుతూ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్,, వార్డులలో 10, మండలాల్లో20 మొత్తం 30 ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండలాల్లో ఎంపీడీవోలు అందుబాటులో ఉంటారని ప్రజలు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్ , విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను తీసుకుని వచ్చి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలలో తమ అర్హతను పరిశీలించి అర్హులు వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజయ సంకల్ప యాత్ర

తరలిన పేట బిజెపి నాయకులు కార్యకర్తలు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పటాన్ చెరువు లో విజయసంకల్పయాత్ర లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు మంగళవారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పలు వాహనాలలో తరలి వెళ్లారు.. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో 9000 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి మోడీ శంకుస్థాపన చేసారని వివరించారు... భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 370 కి పైగా పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుని ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.. పేట మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ సంగమేశ్వర్ బుగుడాల కృష్ణ. ఆయా గ్రామాల నుండి బిజెపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న కళ్యాణ లక్ష్మి ఆర్థిక సాయం కింద పెద్ద శంకరంపేట్ మండలలోని పలు గ్రామాల్లోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే సంజీవరెడ్డి తన స్వగృహంలో మంగళవారం పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులందరికీ కచ్చితంగా అందిస్తామని అన్నారు. 6 గ్యారంటీలో ఉచిత బస్సు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల జీరో కరెంటు బిల్లు అందించామని 500 కు గ్యాస్ సిలిండర్ మిగతా పథకాలను అతి త్వరలో అమలు పరుస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయిని మధుసూదన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారా గౌడ్, సంగమేశ్వర్ సెట్, ఆర్య సంతోష్, పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, పెర్మల్ గౌడ్, దేవేందర్ ,మండల యూత్ అధ్యక్షుడు జైపాల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కళ్యాణ లక్ష్మి చెక్కు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ కేతకి సంగమేశ్వర ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక

* అందించిన ఆలయ ఈఓ శశిధర్



**ఝరాసంగం, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండలంలో శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పురస్కరించు కొనే తేదీ 05-03-2024 మంగళవారం నుండి 13-04-2024 బుధవారం వరకు నిర్వహించబోయే నవాహ్నిక జాతర బ్రహ్మోత్సవములు ఉత్సవా లకు హాజరు కావాలని కోరుతూ మంగళ వారము క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ శాసన సభ్యులు కోనింటీ మాణిక్ రావు కి మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ ఈఓ శశిధర్ స్పెషల్ ఆఫీసర్ రంగారావ్ ఆహ్వాన పత్రిక అందించారు.

## షహీన్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్‌కి సన్మానించిన ఎన్ఎన్పిఎస్ నాయకులు

**జహీరాబాద్, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణ పరిధిలో ఉన్న షాహిన్ పాఠశాల మేనేజ్మెంట్ ఇంటర్మీడియట్ చదువుతున్న పిల్లలకు బహుమతిగా బంపర్ ఆఫర్ ప్రకటిస్తూ 50 లక్షల రూపాయలు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఫస్ట్ టాప్ చేసిన విద్యార్థికి ఉమ్రా టూర్ గా ప్రకటించారు. అదేవిధంగా అనేక పిల్లలకు ఉచిత విద్య అందిస్తామని ప్రకటించడంతో నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు సోమవారం షహీన్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఫారూఖ్ నీ తన చాంబర్లో పూలమాల మరియు శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా నవనిర్మాణ ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ.... ఇలాంటి బహుమతులు ప్రకటించి పిల్లలకు ఎంతో ప్రోత్సాహంగా విద్యార్థి అందిస్తున్న షాహిన్ పాఠశాల మరియు కళాశాల యాజమాన్లకు ధన్యవాదాలు తెలిపారు ఇలాంటి బహుమతులతో పిల్లలు పోటాపోటీగా చదవడానికి ప్రయత్నిస్తారని పేర్కొన్నారు. ఎంత మంచి బ్రహ్మాండ మైన బహుమతి ప్రకటించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ప్రజా సమితి అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్, నాయకులు రాందాస్ మహమ్మద్ అలీ, మహమ్మద్ అహ్మద్, జీవన్, డాక్టర్ శీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాన్సర్‌ను జయించిన నాలుగేళ్ళ చిన్నారి




* ముందుగా వ్యాధిని గుర్తిస్తే కాన్సర్ ను జయించవచ్చు
* ప్రముఖ అంకాలజిస్ట్ హరీష్ కంచర్ల

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** ఎలాంటి కాన్సర్ వ్యాధిని అయిన ముందుగా గుర్తిస్తే దాన్ని నయం చేయవచ్చని ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్ హరీష్ కంచర్ల అన్నారు. మంగళవారం సిద్దిపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట పట్టణానికి చెందిన 4 సంవత్సరాల చిన్నారి కాళ్ళు నడవలేని పరిస్థితి లో తమ దగ్గరికి వచ్చిందని అన్ని రకాల పరీక్షలు చేసిన తర్వాత బ్లడ్ కేన్సర్ గా నిర్ధారించామని తెలిపారు. గడిచిన రెండేళ్లా నుండి చిన్నారికి కీమో చికిత్స అందించామని ఇప్పటివరకు 11 సెషన్లు పూరయ్యాయి అన్నారు. ప్రస్తుతం చిన్నారికి పూర్తి స్థాయిలో క్యాన్సర్ నయం అయ్యిందని. మరో మూడేళ్ల పాటు జాగ్రత్తగా ఉంటూ చిన్నారిని కనిపెట్టుకొని ఉండాలని తెలిపారు.చిన్నారి తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. డాక్టర్ చెప్పిన విషయాల్ని తూచా తప్పకుండా పాటిస్తూ చిన్నారికి కంటికి రెప్పలా కాపాడలి అన్నారు. క్యాన్సర్ గురించి అయన మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్ల లో సక్సెస్ రేట్స్ కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ ద్వారా 80-90% మించి వుంటుందని చెప్పారు. చికిత్స తర్వాత మనలాగే పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చన్నారు. ఈ పేషెంట్ సర్వైవర్స్ మీట్ బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారిని ముందుకు రావడానికి, ఆదుకోవడానికి ప్రజల్లను ప్రోత్సహించడం కోసం దోహదం చేస్తాయని అన్నారు. బ్లడ్ క్యాన్సర్, హెమటోలాజిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు, ఇది రక్తం, ఎముక మజ్జ లేదా శోషరస వ్యవస్థను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ అన్నారు. ఇందులో లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల క్యాన్సర్‌లు ఉంటాయన్నారు.రక్త క్యాన్సర్ ఏ వయస్సు, లింగం లేదా జాతి ప్రజలను ప్రభావితం చేస్తుందని. రక్త క్యాన్సర్లు అన్ని క్యాన్సర్లలో 8.2% ఉన్నాయని భారతదేశంలో రక్త క్యాన్సర్ల సంభవం సంవత్సరానికి 1 లక్ష జనాభాకు 5.5 కేసులు నమోదవుతున్నాయని అన్నారు. దీని ప్రకారం, భారతదేశంలో సంవత్సరానికి 80,000 కొత్త రక్త క్యాన్సర్లు నిర్ధారణ అవుతున్నాయన్నారు. భారతదేశంలో ప్రతి 7 సెకన్లకు ఒక కొత్త రక్త క్యాన్సర్ నిర్ధారణ అవుతుందని ప్రతి 20 సెకన్లకు, భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్‌తో ఎవరైనా మరణిస్తున్నారని తెలిపారు. బ్లడ్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం వల్ల పూర్తిగా నయం అయ్యే అవకాశాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని. వచ్చే మెజారిటీ బ్లడ్ క్యాన్సర్‌లు ఆధునిక కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ వంటి అత్యంత అధునాతన చికిత్సా ఎంపికలతో నయం చేయగలవన్నారు.గత కొన్ని దశాబ్దాలుగా ఈ చికిత్సలు ఇప్పుడు మరింత ప్రభావవంతంగా తక్కువ విషపూరితమైనవిగా మారాయన్నారు. దీనికి కార్-టి కణాలు వంటి తాజా ఇమ్యునోథెరపీలు జోడించబడ్డాయని ఇది ఒక విధంగా రక్త క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా శస్త్రచికిత్సమ్మె లాంటిదన్నారు. టార్గెటెడ్ థెరపీలు ఈ ఇమ్యునోథెరపీల ద్వారా పొరుగు ఆరోగ్యకరమైన కణాలను ప్రభావితం చేయకుండా రక్త క్యాన్సర్ కణాలను ఎంపిక చేసి చంపుతాయని అన్నారు. తద్వారా కొన్ని రకాల రక్త క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా మరింత విజయం సాధించడంతో విషపూరితం తగ్గుతుంది.అన్నారు.సిద్దిపేట జిల్లాకు చెందిన 4 ఏళ్ల పాపకు , 2 సంవత్సరాల క్రితం ప్రాణాంతక అక్యూట్ లింఫొబ్లాస్టిక్ లుకేమియా కోసం కీమోథెరపీ చేయించుకున్నారని ఇప్పుడు పూర్తిగా ఆరోగ్యవంతంగా ఉందన్నారు. సిద్దిపేట లో ఈ సర్వైవర్స్ మీట్‌లో చాలా మంది క్యాన్సర్ విజేతలు అనేక మంది విజయవంతమైన సాధారణ జీవితం గడుపుతున్నా క్యాన్సర్ విజేతలు చేరారు. హెమటాలజీ & బీఎంటి యశోద హాస్పిటల్, సోమాజిగూడలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెమటాలజీ అండ్ ఆంకాలజీ అనేక మార్గదర్శక మైలురాళ్లను కలిగి ఉందని తెలిపారు.

## జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బీబీ పాటిల్

* ప్రజల నుండి వచ్చినోడు ప్రజల మధ్యలో ఉంటాడు
* ఎంత ఎదిగిన ఒదిగి ఉండే గుణం గలవాడు బి బి పాటిల్



**జహీరాబాద్, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బీబీ పాటిల్ ను అధిష్ఠానం ప్రకటించింది. ఎంపీ అభ్యర్థిగా ఎవరు పోటీ చేస్తారనే దానిపై తెరపడింది. 1955 లో నిజామాబాద్ జిల్లా, సిర్పూర్ గ్రామంలో హన్మ బాయి/ బసవత్ రావు బాటిల్ దంపతులకు జన్మించారు. బీఎస్సీ అగ్రికల్చర్ విద్యనభ్యసించిన పాటిల్ వ్యవసాయ, పారిశ్రామిక రంగంలో తనదైన శైలిలో రాణించారు. 2014లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరిన తదనంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. 16వ లోకసభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ పై విజయం సాధించి పార్లమెంట్లో తొలిసారి అడుగు పెట్టారు. 2014 లో రోడ్డు రవాణా, హైవేల షిప్పింగ్ మంత్రిత్వ శాఖ, కేంద్ర హోమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీలో సభ్యులుగా కొనసాగారు. 17వ లోకసభ ఎన్నికల్లో రెండోసారి తెరాస అభ్యర్థిగా పోటీ చేసి సమీప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మదన్ మోహన్ రావు పై 6166 స్వల్ప ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2019 లో వ్యవసాయ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుల కమిటీ సభ్యుడిగా, ఆర్థిక శాఖ వివరాలు కమిటీ సభ్యులుగా తనదైన శైలిలో బాధ్యతలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీబీ పాటిల్ పార్టీ మారుతున్నట్లు ఊహాగానాల నేపథ్యంలో ఎట్టకేలకు బీఆర్ఎస్ వీడి బీజేపీలో చేరడంతో ఎట్ట కీలకు తెరపడింది. ఈ నెల 1న కేంద్ర మంత్రుల సమక్షంలో పార్టీ లో చేరారు. అధిష్ఠానం ప్రకటించిన మొదటి జాబితాలోని ఎంపీ అభ్యర్థిగా పేరు ఖరారు అయింది. బీ బీ పాటిల్ తన మద్దతుదారులతో కలిసి మంగళ వారం సంగారెడ్డిలో జరిగిన ప్రధాన మంత్రి సభలో హాజరయ్యారు. పెట్టకేలకు భాజపా జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బీపీ పాటిల్ పేరు ఖరారు అవ్వడంతో ఆయన మద్దత్తు దారులు, పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలతో ముచ్చటగా మూడవసారి ఢిల్లీ పీఠం కైవసం చేసుకునేందుకు ఈపాటికి ఓటర్లు సిద్ధమయ్యారని పాటిల్ అన్నారు.

## గ్రామ సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తెలియజేసిన మాజీ సర్పంచ్

**ఝరాసంగం, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )** మండలం మేధపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ మరి యూ తెరాస పార్టీ గ్రామ అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ని తన క్యాంపు ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిసి గ్రామంలో గత నెల రోజు లుగా రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు అయినా నుం డి మిషన్ భగీరథ నీరు అస్సలే రాక పోవడంతో గ్రామంలో తీవ్ర త్రాగునీటి సమస్య రావడంతో గ్రామంలోని ఎస్సీ కాలనీ లో తీవ్ర నీటి సమస్య ఏర్పడిందని ఎమ్మెల్యే ద్రుష్టికీ తీసుకు పోవడంతో అయన వెంటనే స్పందించి



గ్రామంలో రెండు బొర్లు వెయ్యడానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని చెప్పడం జరిగింది. అలాగే గ్రామంలోనీ అంతర్గత రోడ్ల కై ఒక 300 మీటర్లు సీసీ రోడ్ల కై నిధులు మంజూరు చెయ్యాలని కోరగా వాటికీ కుడా త్వరలోనే నిధులు మం జూరు చేస్తానని చెప్పడం జరిగింది. అలాగే మిషన్ భగీరథ నీళ్లను దిగ్వల్ లైన్ ద్వారా వచ్చేవిధంగా చూడాలని కోరడం జరిగింది. ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటి ల్ సంతోషం వ్యక్తం చేస్తు గ్రామస్తులం దరితరపున ఎమ్మెల్యే మణిక్ రావ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ అన్నారు.

## మోదీ సభకు తరలి వెళ్లిన మండల నాయకులు



**మనోహరాబాద్, మార్చ్ 05 ( ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ మండల నాయకులు సంగారెడ్డి కి దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభకు తరలి వెళ్లారు. నత్తి మల్లేష్ ముదిరాజ్, చంద్రశేఖర్ ముదిరాజ్, ఆధ్వర్యంలో మంగళవారం, నరేంద్ర మోడీ విజయ సంకల్ప సభకు మనోహరాబాద్, మండల్ నుంచి భారీ సంఖ్యలో సంగారెడ్డి సభకు తరలి వెళ్లారు. నత్తి మల్లేష్, చంద్రశేఖర్, లు మాట్లాడుతూ దేశ రక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని. మండలం నుంచి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.బిజెపి పార్టీ నాయకులు కార్యక ర్తలు అభిమానులు నరేంద్ర మోడీ సభకు భారీ ఎత్తున వెళ్లారు.

## పురపాలక సంఘం కార్యాలయంలో రెవెన్యూ మేళా




**హుస్నాబాద్, మార్చి 05 (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ మేళా కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రెవెన్యూ మేళాల 5వ తేదీ నుండి 31వ వరకు ప్రతి ఆదివారం, మంగళవారం, గురువారాల్లో ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషాల వరకు వరకు నిర్వహించినట్లు తెలిపారు.పట్టణ ప్రజలు ఇంటి పన్ను తదితర విషయాలలో ఎలాంటి తప్పులు ఉన్న సరి చేసుకోవాలని సూచించారు. ఇల్లు ఉండి ఇంటి నెంబరు, ఇంటి పన్నుకు సంబంధించి ఆన్లైన్ నందు ఎంట్రీ కాకుండా ఉండుట,ఇంటి పన్ను ఉన్న దానికన్నా హెచ్చుగా వచ్చుట, ఇంటి పన్ను బకాయి ఉండి కట్టని వారు వన్ టైం సెటిల్మెంట్ కింద పన్ను వడ్డీ పై 90 శాతం మాఫీ పొందుటకు అలాగే ఆన్లైన్ నందు పేరు తప్పుగా పడుట, ఇల్లు రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండి పేరు మార్పిడి తోపాటు ఇంటి నెంబర్ను సెల్ఫ్ అసైన్మెంట్ ద్వారా పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.రెవెన్యూ విభాగమునకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నచో రెవెన్యూ మేళాలో సమస్యలు పరిష్కరించుకోగలరని తెలిపారు. రెవెన్యూ మేళాలో గతంలో చెల్లించిన ఇంటి పన్ను రసీదు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, లింకు డాక్యుమెంట్లు, ఈసీ, ఇంటి ఫోటో, ఇంటి పర్మిషన్ ప్రతి అనుమతి కాపీలు రెవెన్యూ మేళాలో సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, బోజు రవీందర్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, పురపాలక సంఘం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**హుస్నాబాద్, మార్చి 05 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం ( సొసైటీ ) గౌడ సంఘం నూతన కార్యవర్గంను ఎన్నుకున్నట్లు మంగళవారం గౌడ సంఘం నాయకులు వెల్లడించారు. నూతన గౌడ సంఘం అధ్యక్షులుగా బొంగుని శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యక్షులుగా గర్రెపల్లి శ్రీనివాస్, డైరెక్టర్ లుగా కోడూరు మల్లేష్, జాగిరి కృష్ణ, బోంగోని సరూప లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

– రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీ చామల రఘుపతి రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి,మార్చి05(ప్రజా జ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీ చామల రఘుపతి రెడ్డి



అన్నారు. మంగళవారం తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సాకేత్ నగర్ వికారాబాద్ నివాసంలో నియోజకవర్గ ఇంచార్జి చావల శ్రీనివాస్ అధ్యక్షతన సోషల్ మీడియా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ విజయంలో సోషల్ మీడియా పాత్ర చాలా ముఖ్యమైనది అని బూత్, గ్రామ, మండల కోఆర్డినేటర్లు తమ శక్తికీ మించి పనిచేసి ఇచ్చిన ప్రతి కార్యక్రమన్ని విజయవంతం చేసారాని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాలమేరకు ఏ బాధ్యత ఇచ్చిన తూచ తప్పకుండ పాటిస్తామని వారి అడుగు జాడల్లో నడుస్తామని దీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు,గ్రామ, మండల కోఆర్డినేటర్ లు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

–ఉమ్మడి రంగారెడ్డి జిల్లా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య

పరిగి, మార్చి 05: (ప్రజా జ్యోతి) మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య అన్నారు. జన్ సాహస్ మరియు అంకిత





సంస్థ సహకారంతో పరిగి పట్టణంలో లేబర్ కార్డు కలిగిన ఆధారిత కుటుంబ మహిళలకు న్యాక్ అలాగే కార్మిక శాఖ అధ్వర్యంలో 90 రోజులు కుట్టు మిషన్ శిక్షణ పొందిన 25 మంది మహిళలకు న్యాక్ వారిచే మంగళవారం ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు బీఓసిడబ్ల్యు ( లేబర్ కార్డు) తప్పని సరి కలిగి ఉండాలన్నారు. లేబర్ కార్డు కలిగిన కుటుంబంలో మహిళలకు 90 రోజుల ఉచిత శిక్షణ తోపాటు కుట్టు మిషన్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలుగా శిక్షణ పొంది అనంతరం వారికి కుట్టు మిషన్ ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్ కూడా ఇస్తారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల ఇంట్లో మహిళలు మరింత అభివృద్ధి చెందాలని, స్వయం శక్తితో ఎదగి, ఉపాధితో సహా కుటుంబం అభివృద్ధి చెందాలనేది ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పరిగి లో కుట్టు మిషన్ శిక్షణ ఏర్పాటుకు కృషి చేసిన జన్ సాహస్ మరియు అంకిత సంస్థను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జన్ సాహస్ మరియు అంకిత సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, న్యాక్ ట్రైనిస్ లలిత, ప్రసాద్, రాజయ్య, సంస్థ కో ఆర్డినేటర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**-సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన స్థానిక నాయకులు**
**- ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాం**
**మాజీ ఎంపీపీ శరణు బసప్ప , ఎంపీటీసీలు రాజ్ కుమార్, శివకుమార్**

తాండూర్ మార్చ్ 5 ప్రజా జ్యోతి : పల్లెల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తాండూరు మాజీ ఎంపీపీ శరణు బసప్ప స్థానిక ఎంపిటిసిలు రాజ్ కుమార్, శివకుమార్ పేర్కొన్నారు. తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో మంగళవారం రోజు ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా విడుదలైన రూ 30 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించామని చెప్పారు.

ఎన్నికల సమయంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు గ్రామంలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం రూ రూ 30 నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టామని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. గ్రామంలోని మోమిన్ గల్లి నుండి వడ్డెర గల్లి వరకు రూ 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులు చేపట్టామన్నారు. అదేవిధంగా బంగారమ్మ గుడి నుండి మారేమ్మ గుడి వరకు రూ 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డుపనులు చేపట్టాగా మై భాష దర్గా వరకు మరో ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు చేపట్టమన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు రాములు, మాణిక్యప్ప, బసప్ప, సుధాకర్ తదితరులు ఉన్నారు.



# ప్రధాన మంత్రి- విశ్వకర్మ యోజన పథకం పై అవగాహన

## బిజెపి ఆధ్వర్యంలో ఓబిసి సామాజిక సమ్మేళనం...

పరిగి, మార్చి 05: (ప్రజా జ్యోతి) భారతీయ జనతా పార్టీ పరిగి పట్టణం ఏబియస్ ప్లాజాలో మంగళవారం ప్రధాన మంత్రి–విశ్వకర్మ యోజన పథకం అవగాహన కొరకు ఓబిసి సామాజిక సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి రాష్ట్ర ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి సేవారత్న అవార్డు గ్రహీత వెన్నె ఈశ్వరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోదీ లాంటి గొప్ప నాయకుడిని ఇప్పటివరకు చూడలేదని అన్నారు. ప్రధాని మోది బడుగు బలహీన వర్గాలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని పీఎం విశ్వకర్మ యోజన అనే పథకం ద్వారా దాదాపు 20 రకాల కుల వృత్తులకు చేయూత అందించారని తెలిపారు. విశ్వకర్మ యోజనలో భాగంగా ప్రతి ఒక్కరూ సిఎస్సి సెంటర్ ద్వారా అప్లై చేసుకుని ఈ యొక్క పథకంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాయకుల ద్వారా గ్రామాలలో ఉన్న కార్యకర్తలు ప్రతి ఒక్కరూ అవగాహన పరిచి ఈ పథకం ప్రతి ఒక్క వ్యక్తికి అందించేలా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి సేవారత్న అవార్డు గ్రహీత వెన్నె ఈశ్వరమ్మ మాట్లాడుతూ ప్రధాని మోదీ లాంటి నాయకుడు దేశంలో లేరన్నారు. 550 ఏళ్ల శ్రీరాముని భవ్య మందిరం కల నెరవేర్చిన గొప్ప నాయకుడు ప్రధాని మోదీ అని అన్నారు. భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి భారీ మెజార్టీ తో గెలిపించాలని కార్యకర్తలను నాయకులను కోరారు.

అనంతరం వెన్నె ఈశ్వరప్ప పార్టీ లో నూతనంగా వివిధ పదవులు పొందిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏవి రాములు, గిరి మోని శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, అసెంబ్లీ కన్వీనర్ నరసింహ జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, కేశవులు, వికారాబాద్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు శ్రీహరి, జిల్లా కార్యదర్శి వేముల పెంటయ్య గుప్తా, కో కన్వీనర్ శంకర్ నాయక్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కేతావత్



శ్రీనివాస్ నాయక్. బాలకృష్ణారెడ్డి, కుందేల శ్రీశైలం పరిగి పట్టణ అధ్యక్షులు పరిగి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, వార్ల ఆంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శి, ఎర్రగడ్డ పల్లి రమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శితోపాటు ముఖ్య నాయకులు, బిజెపి కార్యకర్తలు, పరిగి మండలంలోని గ్రామాల నుండి అన్ని కుల సంఘాల సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ప్రత్యేక ప్రతిభావంతులు ముందుండాలి

– ఆర్థిక పురోభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలవాలి
–వికారాబాద్ జిల్లా డిఆర్డిఒ పీడీ శ్రీనివాస్

తాండూర్ మార్చ్ 5 ప్రజా జ్యోతి : దివ్యాంగులందరూ స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో చిరు వ్యాపారంలో రాణించాలని వికారాబాద్ డిఆర్డిఒ పీడీ ఏ. శ్రీనివాస్ పేర్కొన్నారు . మంగళవారం రోజు తాండూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని ఐకెపి స్త్రీ శక్తి భవన్ లో డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్, సిడిబి లు సంయుక్త సహకారంతో దివ్యాంగులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సమస్యనికి ముఖ్య అతిథులుగా హాజరైన డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా లోని దివ్యాంగులు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైనటువంటి వారిని గుర్తించి, ప్రతిభకు తగ్గట్టుగా ఆర్థికంగా మరింతగా ఎందుకు గాను దివ్యాంగులకు రూ 25 వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. జిల్లా వ్యాప్తంగా 37 మందికి ఆర్థికంగా సహకరించడంతో వ్యాపారంలో మరింతగా రాణిస్తున్నారు.. ప్రతి నిరుపేద దివ్యాంగుల్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించేలా కృషి చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు రామకృష్ణ, శ్రీ లక్ష్మీ, పి ఎన్ శ్రీనివాస్ , ఉదయ్ ,జిల్లా కో ఆర్డినేటర్ రామేశ్వర్ , ఐకెపి ఎపిఎం ఆనంద్ ,




ఏపీవో నర్సోత్తం రెడ్డి కమ్యూనిటీ లీడర్లు హనుమంత్ రెడ్డి, జ్యోతి, శ్రీశైలం ,లబ్ధిదారులు రాజు మహేశ్వరి అనురాధ అయ్యో శ్యామమ్మ తదితరులు పాల్గొన్నారు .

## స్త్రీ శక్తి చాలా బలమైనది-స్త్రీ లేని సమాజాన్ని మనం ఊహించుకోలేం

కొత్తూరు మార్చి 05 (ప్రజా జ్యోతి) సమాజంలో స్త్రీ శక్తి చాలా బలమైనదని, స్త్రీ లేని సమాజాన్ని మనం ఊహించలేమని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుక్కా డానియల్ అన్నారు. మంగళవారం నాడు హైదరాబాదులోని హ్యూమన్ రైట్స్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి శీలం సరస్వతి ముదిరాజ్ యొక్క 50వ జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా శ్రీమతి శీలం సరస్వతి చేస్తున్న సేవలు ఇదోదికం అని తనను ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ కూడా సేవారంగంలో ముందుకు రావాలని, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర కమిటీ ద్వారా చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలలో శీలం సరస్వతి ముందంజలో ఉండి కార్యక్రమాలను విజయవంతం చేయటం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా వారి జన్మదినాన్ని పురస్కరించుకొని కార్యాలయంలో తన పుట్టినరోజును జరుపుకోవాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర స్పోక్స్ మాన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ..నేడు మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని, ఇంటికి దీపం ఇల్లాలే అని, అదేవిధంగా మన ఆర్గనైజేషన్ లో కూడా మహిళలను ఏకతాటిపై నడుపుతూ సేవా కార్యక్రమాలలో శ్రీమతి శీలం సరస్వతి ముదిరాజ్ ముందంజలో ఉండటం చాలా గర్వకారణం అని వారి జన్మదినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో




అష్ట ఐశ్వర్యాలతో చల్లగా ఉండి మరిన్ని సేవా కార్యక్రమాలలో రాణించాలని రాబోయే మహిళా దినోత్సవం రోజు ఉత్తమ మహిళగా గుర్తించబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ చైర్మన్ యాదవ రెడ్డి,మహిళా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఫరహానా,శ్రీమతి కళ్యాణి, శ్రీమతి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ వన్ ట్రాక్టర్ బ్రాండ్ సోనాలిక ట్రాక్టర్

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 05(ప్రజాజ్యోతి): భారతదేశపు నంబర్ వన్ ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ భారత వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను వ్యవసాయ



యాంత్రీకరణ వైపు నడిపించడంలో,20–120 హెచ్పిలో విస్తృతమైన హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణితో రైతుల జీవితాలను సంతోషంగా మార్చడంలో గర్వంగా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరం చివరి దశకు చేరుకున్న సోనాలికా ట్రాక్టర్స్ ఫిబ్రవరి మొత్తం మార్కెట్ వాటా 16.1% పరిశ్రమలో అత్యధిక మార్కెట్ వాటాను సాధించినందుకు సంతోషంగా ఉంది.ఇది ఫిబ్రవరి'24 లో 9,722 మొత్తం ట్రాక్టర్ అమ్మకాల యొక్క బలమైన పనితీరును కలిగి ఉంది,ఇది కంపెనీ యొక్క 2023 ఆర్థిక సంవత్సరం మొత్తం ట్రాక్టర్ అమ్మకాల 9154 పనితీరు కంటే 6.2% ఎక్కువ. పరిశ్రమ మొత్తం అమ్మకాలతో పోరాడుతున్నప్పటికీ, సోనాలికా పరిశ్రమ పనితీరులో ముందంజలో కొనసాగుతోంది,ట్రాక్టర్ పరిశ్రమలో వృద్ధి చెందుతున్న ఏకైక ప్రముఖ బ్రాండ్గా మారింది.ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ,ట్రాక్టర్ల కోసం డైనమిక్ ఇండియన్ అగ్రి ఎకోసిస్టమ్ అవసరాలను తీర్చినందుకు మేము సంతోషంగా ఉన్నాము,పరిశ్రమలో అత్యధిక మార్కెట్ వాటాతో పాటు16.1% ఫిబ్రవరి మార్కెట్ వాటాను సాధించాము. నెల పొడవునా మా సానుకూల వేగాన్ని కొనసాగిస్తూ, ఫిబ్రవరి'24 లో మొత్తం 9,722 ట్రాక్టర్ అమ్మకాలను నమోదు చేశాము,పరిశ్రమ పనితీరును కూడా అధిగమించాము.ఇటీవల10 కొత్త టైగర్ ట్రాక్టర్ మోడళ్లతో అప్ గ్రేడ్ చేయబడిన మా విస్తృతమైన హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణిని రైతులు బాగా ప్రశంసిస్తున్నారు.ఎందుకంటే ఇది ఇంజిన్లు, ట్రాన్స్ మిషన్ లు హైడ్రాలిక్స్ లో కొత్త అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుంది. మరింత సుస్థిర భవిష్యత్తు దిశగా ముందుకు సాగడానికి రైతులకు మద్దతు ఇవ్వడమే మమ్మల్ని ముందుకు నడిపిస్తుందని, భవిష్యత్తులో మరింత తీవ్రతతో దీనిని కొనసాగిస్తామని చెప్పారు.

## డబల్ బెడ్ రూమ్ ఇస్తా అని మాట మరచిన గత ప్రభుత్వం

పేదవానికి 60 గజాల స్థలం ఇవ్వండి సిపిఐ రామకృష్ణ

శేరిలింగంపల్లి,మార్చ్05(ప్రజాజ్యోతి): డిఎల్ఎఫ్ హౌసింగ్ బోర్డు సిపిఐ శాఖ సమావేశం జెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇస్తానని.ఇంటింటికి ఒక ఉద్యోగం ఇస్తానని దళితులందరికీ దళిత బంధు ఇస్తానని. దళితులకు మూడు ఎకరాలు స్థలం ఇస్తానని. ఇప్పటికీ ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించడు.. శేర్లింగంపల్లిలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయితుంటే. అధికారులు చోదం చూస్తున్నారు. అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.అధికారుల చల్లని దీవెనతో.. భూకబ్జాదారులు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కబ్జాదారులు రెచ్చిపోయి భూములన్ని కబ్జా చేస్తున్నారు.అన్యాక్రాంతం అయినా భూములను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోకపోతే సిపిఐ పార్టీగా పేదవారికి గుడిసెలు వేయిస్తామని సిపిఐ



రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటస్వామికి చందు యాదవ్.ఏఐవైఎఫ్ జెట్టి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సుధాకర్.. నాగలక్ష్మి శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి,మార్చి05( ప్రజా జ్యోతి): జిల్లాలో మన ఊరు మన బడి క్రింద చేపట్టిన నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు.



మంగళవారం ఉదయం టెలి కాన్ఫరెన్సు ద్వారా జిల్లా లో జరిగే మన ఊరు మనబడి క్రింద చేపట్టిన పెండింగ్ పనులను పూర్తిచేయాలనీ, సిసి రోడ్ల నిర్మాణ పనులు మన ఊరు మన బడి పాఠశాలలకు అవసరమయ్యే పనులను పెండింగ్లో ఉంచకుండా 100 శాతము పనులు పూర్తి చేసి ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అన్నారు. పాఠశాలలలో ఇంకా ఏఏ పనులు మిగిలి ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ క్రింద పాఠశాలలలో చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి నివేదిక పంపాలన్నారు. ఇంజనీర్లు , డి ఇ లు నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి రోజు జరగాల్సిన పనులకు ఎన్ని మిల్లర్లు, ఎంత మంది లేబర్ ఉంటె పనులు త్వరగా పూర్తి చేయవచ్చు అనే విదంగా ముందుకెళ్ళాలని , అంచనా ప్రకారము పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. సిసి రోడ్ల నిర్మాణ పనులు జరిగిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్, టాయ్లెట్స్, నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి , పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సు లో ఈఈ ఆర్ అండ్ బిడి ఇ ఓ , పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు డి ఇ లు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

### ఘనంగా సర్పంచ్, ఉప సర్పంచ్ ను సన్మానించిన

## ఉపాధ్యాయుల బృందం

బషీరాబాద్ మార్చి05 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం మంతటి గ్రామలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలో మంగళవారం రోజు గ్రామపంచాయతీ పదవీకాలం ఐదు సంవత్సరాల ముగియడంతో ఈ సందర్భంలో గ్రామ సర్పంచ్ దశరథను, గ్రామ ఉ



పసర్పంచ్ పరుశురాంను, మరియు రెండు పాఠశాలలకు సంబంధించిన చైర్మన్ ల పదవులు కూడా ముగియడంతో విద్యా కమిటీ అధ్యక్షులను జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ ,టీచర్స్ బృందం కలిసి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది, అదేవిధంగా మంతటి ఎంపీటీసీ శ్రీధర్ను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంలో సర్పంచ్ దశరథ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తే ప్రజల గుండెల్లో గుర్తిండి పోతాం, అధికారం ఎవరు సొత్తు కాదు అది ప్రజలు ఇచ్చిన వరమని అన్నారు. మా పంచాయతీ పాలకవర్గం అధికారులు గ్రామ పెద్దలు సహకరించినందుకు గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని ప్రతి ఒక్కరు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఐదు సంవత్సరాలు మంతటి సర్పంచ్ గా సేవ చేసే భాగ్యం కలిగించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యంగా హై స్కూల్ హెడ్మాస్టర్ ప్రైమరీ హెడ్మాస్టర్ టీచర్స్ బృందం మమ్మల్ని ఇంత ఘనంగా సన్మానించినందుకు టీచర్స్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప దేవాలయ నిర్మాణానికి దాతల చేయూత అవసరం

బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి

చేవెళ్ల మార్చి 05 (ప్రజా జ్యోతి): దేవాలయాల నిర్మాణాలకు దాతల చేయూత అవసరమని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామంలో బీరప్ప దేవాలయ నిర్మాణానికి 51,000 విరాళంగా గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలన్నారు. దేవాలయ నిర్మాణానికి దాతల చేయూత అవసరమని దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేష్, నాగేష్, శ్రీనివాస్ మల్లేష్, రమేష్, రాము, రామచంద్రయ్య మహేందర్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిఖని నుంచి కాళేశ్వరంకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

– డిపో మేనేజర్ నాగభూషణం



గోదావరిఖని, మార్చి 5 (ప్రజా జ్యోతి) మహాశివరాత్రి జాతర పురస్కరించుకొని గోదావరిఖని ఆర్టిసి డిపో నుంచి కాళేశ్వరం తో పాటు వేలాల జాతరకు ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ యం. నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7, 8, 9 తేదీలలో గోదావరిఖని బస్ స్టేషన్ నుండి కాళేశ్వరానికి ఉదయం 5: 30ని, 6: 30ని, 7:30ని, 11:30ని, మధ్యాహ్నం 12:30ని, 01:30ని కు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.గోదావరిఖని నుండి వేలాల జాతరకు నెల 7,8,9 తేదీలలో 20 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, వేలాల జాతరకు పెద్దలకు రూ.70లు, చిన్న పిల్లలకు రూ.40లు చార్జిగా నిర్ణయించినట్లు చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, పారిశ్రామిక ప్రాంతంలోని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆ మహా శివుని కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

## ఇచ్చిన అప్పుతిరిగి ఇప్పించాలని
# ఖని ప్రధాన చౌరస్తాలో మహిళ బైఠాయింపు

– హ్యూమన్ రైట్స్, మహిళా సంఘాలు ఆధ్వర్యంలో దీక్ష



గోదావరిఖని, మార్చి 5 (ప్రజా జ్యోతి) తాను ఇచ్చిన అప్పు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని అడ్డగుంటపల్లికి చెందిన తీగల మల్లీశ్వరి అనే మహిళ నిరసనకు దిగింది.మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తా లో బైఠాయించింది. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ మూడేళ్ల క్రితం స్థానిక అడ్డగుంట పల్లికి చెందిన శ్రావణ్ గౌడ్ అనే వ్యక్తికి రూ.7 లక్షలు అప్పు ఇచ్చినట్లు తెలిపారు. తీసుకున్న అప్పుకు వడ్డీ కూడా ఇవ్వకపోగా కనీసం అసలు అయినా చెల్లించాలని అడిగితే భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వాపోయారు. తాను ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వకపోగా, అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లినా న్యాయం జరగడం లేదంటూ తన గోడు వెల్లబోసుకుంది. కాగా ఆ మహిళ కు న్యాయం చేయాలంటూ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ప్రతినిధి శిరిన్ , కర్నాటి సీతక్క ఆధ్వర్యంలో మహిళా సంఘాలు మద్దతుగా కదిలి వచ్చి దీక్ష చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్లీశ్వరి ,రాజేశం దంపతులు ఇచ్చిన అప్పు డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో సదురు మహిళ కుటుంబం తీవ్ర మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని బాధిత మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సంఘటన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# వికలాంగుల అభివృద్ధి కోసం ఐడియా సంస్థ కృషి చేస్తుంది

– ఐడియా సంస్థ సహా వ్యవస్థాపకుడు రాహుల్ సరిదేనా



సిరిసిల్ల, మార్చి 5, (ప్రజాజ్యోతి): దివ్యాంగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ఐడియా అనే స్వచ్ఛంధ సంస్థ పనిచేస్తుందని ఐడియా సంస్థ సహా వ్యవస్థాపకులు రాహుల్ సరిదేనా అన్నారు. అనంతరం ఐడియా సంస్థ వారిచే సిరిసిల్లలో నిర్వహించిన దివ్యాంగుల కోసం వ్యవస్థాపక అభివృద్ధి కార్యక్రమంలో రాహుల్ సరిదేనా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2030 నాటికి 10 వేల మంది వికలాంగులకు ఉద్యోగ అవకాశాలతో పాటు, 5 వేల మందిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఐడియా సంస్థ పనిచేస్తుందని, ఇప్పటికే 2200 ఉద్యోగాలను ఇచ్చి, 950 మందిని వ్యాపారవేత్తలుగా తయారు చెయ్యడం జరిగిందని రాహుల్ సరిదేనా పేర్కొన్నారు. ఐడియా అనే సంస్థకు మల్లిఖార్జున్ ఐతా వ్యవస్థాపకులుగా ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. వికలాంగులలో ఉన్న శక్తిని చాటడం కోసం సిరిసిల్లలోని సాయి కృష్ణ గార్డెన్ లో వికలాంగులకు వ్యాపార లావాదేవీల గురించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని రాహుల్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలోని 14 మండలాల నుండి వివిధ దివ్యాంగులను 60 మందిని ఎన్నుకున్నామని, ఈ 60 మందికి ఒక్కొక్కరికీ 22 వేల నుండి 25 వేల రూపాయల వరకు వారి వారి ఖాతాలో జమ చేసి వారి వ్యాపారాలకు తోడ్పడుతుందని ఆయన వెల్లడించారు. అదేవిధంగా వికలాంగుల కోసం ఐడియా చేస్తున్న కృషిని సిరిసిల్ల ఎస్పీ అభినందించినట్లు ఐడియా సంస్థ సహా వ్యవస్థాపకులు రాహుల్ సరిదేనా అన్నారు.

# బెల్ట్ షాపులపై కఠిన వైఖరి అవలంభించాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) మార్చి -05: జిల్లాలో ఉన్న మద్యం బెల్ట్ షాపులపై కఠిన వైఖరి అవలంబించాలని, ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వెంటనే బెల్ట్ షాపులను మూసివేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన క్యాంపు కార్యాలయంలో బెల్ట్ షాపులు మూసివేయడంపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అక్రమ మద్యం అమ్మకాల దుకాణాలను గుర్తించి వాటిని వెంటనే మూసివేయాలని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అక్రమ మద్యం అమ్మకాల దుకాణాలను గుర్తించి వాటిని వెంటనే మూసివేయాలని, బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు బుక్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రభుత్వం అనుమతించిన వైన్ షాపులు, బార్ లలో మాత్రమే మద్యం విక్రయాలు జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కడ బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు జరగవద్దని, ప్రతి వైన్ షాప్ కు కేటాయించే మద్యం స్టాక్ వివరాలు నిరంతరం పరిశీలించాలని, బెల్ట్ షాపుల నిర్వాహకుల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బెల్ట్ షాపుల నిర్మూలన పట్ల అలసత్వం వహిస్తే అధికారులపై సైతం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా బెల్ట్ షాపుల నిర్మూలనకు అధికారులు కృషి చేయాలని, బెల్ట్ షాపుల నిర్మూలనలో అధికారులకు పూర్తిస్థాయి సహకారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, ఎక్సైజ్ సీఐలు పెద్దపల్లి -శిరీష, రామగుండం -మంగమ్మ, సుల్తానాబాద్ -గురునాథ్, మంథని -రాకేశ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గౌడ సంఘం జిల్లా
# అధ్యక్షుడుగా తాళ్ల పెల్లి రమేష్ గౌడ్



హుజూరాబాద్/ ప్రజా జ్యోతి : తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షునిగా తాళ్ళపెల్లి రమేష్ గౌడ్ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణంలో తాళ్ళ పెల్లి రమేష్ గౌడ్ను శాలువతో సన్మానించి నియామక పత్రాన్ని అందించి అభినందనలు తెలిపారు. తెలంగాణ గౌడ సంఘం ఆశయాలను, లక్ష్యాలను, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు, సామాజిక, ఆర్ధికంగా, రాజకీయంగా గౌడ కుటుంబాలు ఎదగడానికి కృషి చేయాలని యాదగిరిగౌడ్ సూచించారు. తనపై నమ్మకంతో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుని బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బొనగారి యాదగిరి గౌడ్ కు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్ ల కు రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్ళ పెల్లి శ్రీనివాస్ గౌడ్, చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నేరెళ్ళ మ హేందర్ గౌడ్, కంకట హరిష్ గౌడ్, శ్యామ్ గౌడ్, గుర్రం రాజేష్ గౌడ్, పంజాల రేవంత్ గౌడ్, సొల్లు దశరథం, కొత్తూరి జీవన్ కుమార్, రాజు, బొనగాని అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నెలసరి రోజులలో వచ్చే సమస్యలు రాకుండా జాగ్రత్తలు

– స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ బోయినపల్లి మాధవి



గంభీరావుపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) : గంభీరావుపేట మండల కేంద్రంలోనీ ప్రభుత్వ కేజీ టు పీజీ డిగ్రీ కాళాశాలలో విద్యార్థినిలకి గర్భాశయ వ్యవస్థ నిర్మాణం పని చేసే పద్దతి,నెల సరి రోజుల లో వచ్చే సమస్యలు రాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారించడానికి వ్యాక్సిన్ గురించి అవగాహన రొమ్ము క్యాన్సర్ నీ ముందస్తు గా గుర్తించడానికి తెలుసుకునే పద్దతులు రక్త హీనత గురించి నివారించడానికి పౌష్టిక విలువలు ఉన్న ఆహారం గురించి అవగాహన ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ బోయినపల్లి మాధవి గారు కలిగించడం జరిగింది. అనంతరం పిల్లల సందేహాలకు సమాధానం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ నుంచి డాక్టర్ పరిమల డాక్టర్ మేఘన , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి. విజయలక్ష్మి వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాస్ హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ శ్రీ వల్లీ ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ వాణి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల టీచర్ శ్వేత, జ్యోతి, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం టీమ్ కౌశిక్ ,గీతారెడ్డి మరియు బాలికల పాఠశాల విద్యార్థినిలు డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల జూనియర్
# కళాశాలలో పీఎంఎస్‌హెచ్‌ఆర్‌ఐ కార్యక్రమం



గంభీరావుపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) : దమ్మన్నపేటలోనీ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల ఈరోజు పిఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా బాలికా సాధికారత సంఘం ని ఏర్పాటు చేషరు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్ విద్యార్థులనీ ఉద్దేశించి పలు అంశాలపైన అవగాహన కల్పించరు. 1. చట్టపరమైన అక్షరాస్యత 2. బాలల హక్కులు 3. బాల్యవివాహాలు 4. బాల కార్మికుల నిషేధం 5. లింగ సమన్వయం మరియు భాగస్వామ్యం 6. సైబర్ క్రైమ్ 7. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 8. మాదకద్రవ్యాల నిర్మూలన ( ఆంటీ డ్రగ్స్) మొదలైన అంశాల పైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బొంది. రమేష్, జి.సి.ఈ.సి కన్వీనర్ టీ.ప్రభావతి, ఉపాధ్యాయులు సిహెచ్ .నరసింహారాజు, బీ.పావని, వి.సంగీత, బి.చంటిబాబు, కే.మహాలక్ష్మి, జి.హరీష్, బి.సురేందర్, ఎమ్.రేణుక, టీ.జగదీశ్వర్, రిజ్వాన్, స్వామి, బాలచందర్, బి.మంజుల, వెంకటేష్, మారుతి, రవి, తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు యువ ఫౌండేషన్ ప్రోత్సాహకం అభినందనీయం

– 10వ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత





వేములవాడ, మార్చి 5, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండల పరిధిలో గల 8 ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 18వ తేదీ నుండి జరగబోయే పరీక్షల దృష్ట్యా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేసినట్లు యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడానికి యువ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తమ వంతుగా పరీక్ష సామాగ్రిని అందించి, పిల్లలను ఉత్తేజ పరుస్తూ పిల్లలకు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన విలువైన సూచనలు చేస్తున్న యువ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సహకంగా గత 5 సంవత్సరాలనుండి ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్, స్కేల్స్, ఏరేజర్లు, షార్ప్ నర్స్ తదితరసామాగ్రి అందించటం జరిగిందన్నారు. అదేవిదంగా విద్యార్థులకు పరీక్ష పట్ల భయం ఉండకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని, కుటుంబానికి, పాఠశాలకి మంచి పేరు తేవాలని తెలిపారు. ఉన్నత విద్యకు పదవ తరగతి మొదటి మెట్టుగా భావించాలన్నారు. కష్టపడి చదివి భవిష్యత్ లో ఉన్నత స్థితిలో ఉండాలనివిద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువ ఫౌండేషన్ సభ్యులు రాంకుమార్, ప్రదీప్, వెంకటేష్, ప్రశాంత్, రాహుల్, సంతోష్, హేమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలి

– ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ, మార్చి 5, (ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రి హోదాలో రాజన్న సిరిసిల్లకు వస్తున్నారని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. 7 తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు హెలికాప్టర్ ద్వారా సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకొని, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించి,జిల్లా కేంద్రంలో మిగతా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. సేఫ్టీ మోకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికీ పట్టు వస్త్రాలు సమర్పించి,స్వామి వారిని దర్శనం చేసుకుంటారని తెలిపారు. అనంతరం బాలానగర్ లో జరిగే బహిరంగ సభ పాల్గొంటారని అన్నారు. వీటిడిఏ సమావేశం ద్వారా గతంలో ఆగిపోయిన నిధులను తిరిగి తీసుకొచ్చామని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పర్యటన మన జిల్లాతో పాటు,నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రజలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని, ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

## రైలు ఢీకొని
# గుర్తు తెలియని వ్యక్తి మృతి



జమ్మికుంట, మార్చి5( ప్రజా జ్యోతి): జమ్మికుంట రైల్వే స్టేషన్ లో పట్టాలు దాటే క్రమంలో అయోధ్య స్పెషల్ ట్రైన్ ఢీకొని ..గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందారు.రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం గుర్తు తెలియని వృద్ధుడు సుమారు వయస్సు 60-65 సంవత్సరాలు కాగా జమ్మికుంట రైల్వే స్టేషన్ లో రైలు పట్టాలు దాటేందుకు ప్రయత్నించాడని అన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అయోధ్య స్పెషల్ ట్రైన్ ఢీ కొని చనిపోయారు.మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు.మృతుడు తెలుపు ఫుల్ షర్ట్.. దానిపై నలుపు లైట్ బ్రౌన్ రంగు నిలువు గీతల డిజైన్ ఉంది, బ్లూ గీతల లుంగీ ధరించి ఉన్నారు. మృతదేహాన్ని గవర్నమెంట్ హాస్పిటల్ జమ్మికుంట మార్చురీ రూములో భద్రపరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నంబర్లు 99493 04574, 87126 58604 కు తెలపాలని సూచించారు.

# అవాస్తవాలను నమ్మవద్దు

– వాస్తవాలను ప్రజలు త్వరలోనే గ్రహిస్తారు
– సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి



సిరిసిల్ల, మార్చి 5, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు స్వార్థంతో అననీ మాటలను అన్నట్టు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయడంపై కెకె మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను అనని మాటల్ని అన్నట్టుగా ప్రచారం చేయడం వల్ల మనోభావాలు గాయపడి ఉంటే ఆ మాటలను వెనక్కి తీసుకుంటున్నానని తెలిపారు. వాస్తవాలను త్వరలోనే గ్రహిస్తారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సూర దేవరాజు, యేల్లే లక్ష్మీనారాయణ, గోలి వెంకటరమణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, వెలుమల స్వరూప, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, బైరినేని రాము పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖులకు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలు



వేములవాడ, మార్చి 5, (ప్రజాజ్యోతి): రాజన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,ట్రైనీ ఎస్పి రాహుల్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, అడిషనల్ కలెక్టర్ఖిమ్యా నాయక్, వేములవాడ సీనియర్ సివిల్ జడ్జ్ సట్టు రవీందర్, జూనియర్సివిల్ జడ్జ్ కే జ్యోతిర్మయిలను రాజన్న అలయాధికారులు మంగళవారంమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 7 నుండి 9 వరకు రాజన్నఆలయంలో వైభవం నిర్వహించే మహాశివరాత్రి జాతరకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, ఈఓ సిసి ఎడ్ల శివ, సాయి ఉన్నారు.

## పదోన్నతి పై బదిలీ అవుతున్న సీనియర్ సెక్యూరిటీ అధికారికి సన్మానం


సత్తుపల్లి,మార్చి 6: (ప్రజా జ్యోతి)
కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహించి మణుగూరు మైన్ మేనేజర్ గా పదోన్నతి పొంది ఈరోజు బదిలీ అవుతున్న రమణారెడ్డిని సత్తుపల్లి జే.వి.ఆర్ ఓ.సి సెక్యూరిటీ డిపార్ట్మెంట్ సీనియర్ ఇన్స్పెక్టర్ ఆజాముద్దీన్ శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు.



బదిలీపై వెళ్లిన చోట పనిలో నైపుణ్యత కనపరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రమణారెడ్డి స్థానంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన శంకర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జమేధర్ శ్రీనివాసరావు, మల్లేష్, రామదాస్, సీనియర్ సెక్యూరిటీ రవీందర్ రెడ్డి, జోసెఫ్, కనకయ్య, కుమార్, సురా సురేష్, పెరుగు రాంబాబు, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్స్ కొక్కిర గడ్డ నగేష్, పాలకుర్తి సుందర్ రావు, గుర్రం రామకృష్ణ తదితర సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలి :జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మార్చి 5 ప్రజా జ్యోతి
అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.



మంగళవారం కలెక్టర్ ముదిగొండ తహసీల్దార్, ఎంపిడివో కార్యాలయాల ఆకస్మిక తనిఖీ చేసి, ధరణి, ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పారదర్శకంగా చేయాలన్నారు. ఆమోదయోగ్యంగా ఉన్న ప్రతి దరఖాస్తును ఆమోదించి, న్యాయం చేయాలన్నారు. తిరస్కరణ కు గురయిన దరఖాస్తు కు తగు కారణం పొందుపర్చాలన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ద్వారా అర్హులైన వారందరూ ప్రయోజనం పొందేలా, అన్ని ఎంపిడివో, మునిసిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవాకేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తు చేసుకోలేక పోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులో సరైన వివరాలు నమోదు చేయని వారికోసం ప్రజాపాలన కేంద్రాలని, పనిదినాల్లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు పనిచేస్తాయన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ముదిగొండ తహసీల్దార్ వై. రామారావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు**
**బోనకల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీఐ మధు**

బోనకల్,మార్చి 05,ప్రజాజ్యోతి: మండల కేంద్రంలోని బోనకల్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం మధిర సీఐ మధు సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు. అంతకుముందు సీఐ మధుకు ఎస్సై కే మధుబాబు




మొక్కను అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, క్రైమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.మండలంలో గల 22 గ్రామాల యొక్క భౌగోళిక స్థితిగతులను అడిగి తెలుసుకుని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సై కడగండ్ల మధుబాబుకు సూచించారు.మండలంలో ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు లేకుండా ఇసుక,మట్టి అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.100 డయల్ కేసుల్లో తక్షణమే స్పందించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో యువత చెడు వ్యసనాలకు బానిసవ్వకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.మండల కేంద్రంలో ప్రధాన కూడళ్ళు,గ్రామాల్లో సీసీ కెమెరాలు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల విజేతలను అభినందించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం మార్చి 5 ప్రజా జ్యోతి.
నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ లో ఇటీవల 70వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి 34 పురుషుల జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో ఖమ్మం జిల్లా పురుషుల జట్టు 3వ స్థానం సాధించింది. ఈ నేపధ్యంలో విజయం సాధించిన క్రీడాకారులను, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి క్రిష్టఫర్ బాబును మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ హయాంలో క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు.



# 'తెల్లం'తో ఎందరు..?

- సీఎం రేవంత్‌కి టచ్‌లోకి భద్రాచలం ఎమ్మెల్యే
- డైరెక్టుగా కాంగ్రెస్ కండువా కప్పుకుంటారా ?
- గులాబీ ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా చేరేవరకు కాంగ్రెస్ సపోర్టర్‌గా ఉంటారా ?
- వెంకట్రావు వెంట వెళ్ళే నేతలు ఎవరు..?

భద్రాచలం, మార్చి 5, ప్రజాజ్యోతి :
కాంగ్రెస్‌కి 'తెల్లం' షేక్‌హ్యాండ్
నువ్వు నేర్పిన విద్యయే నీరజాక్షి అన్నట్లుగా బిఆర్ఎస్ అధికారంలో ఉండగా సీఎం కెసిఆర్ అమలుచేసిన సిఎల్‌పి విలీనం వ్యూహాన్నే నేడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి అమలు చేయడానికి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సంకేతాలు ఇస్తూ నియోజకవర్గ అభివృద్ధి పేరిట సీఎంని, రాష్ట్ర మంత్రులను కలిస్తున్న ఎమెల్యేల సంఖ్య రోజురోజుకి పెరుగుతున్నట్లు రాష్ట్ర రాజకీయ పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. అయితే పార్టీలోకి వచ్చే ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిగా చేర్చుకోకుండా వారి పదవులకు గండం లేకుండాబిఆర్ఎస్ ఎల్‌పి విలీన కోరంకి సరిపడా సంఖ్య వచ్చే వరకు చేరికల ప్రస్తావన తీసుకరాకుండా బిఆర్ఎస్‌కి దూరంగా ఉండి కాంగ్రెస్‌కి స్నేహహస్తం అందించేలా రేవంత్‌రెడ్డి ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి టచ్‌లోకి వెళ్ళిన భద్రాచల ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు ఈనెల 11న సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలం పర్యటన సందర్భంగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ ఆయన ఇప్పుడే పార్టీలో చేరకుండా రేవంత్‌రెడ్డి లక్ష్యమైన బిఆర్ఎస్ ఎల్‌పి విలీనం వరకు వేచిచూస్తూ అప్పటివరకు కాంగ్రెస్‌కి షేక్‌హ్యాండ్ ఇచ్చే ప్లాన్‌తో ఉన్నట్లు సమాచారం. అయితే పార్లమెంటు ఎన్నికల్లో ప్రాధాన్యత లభించాలంటే కాంగ్రెస్‌కి సపోర్ట్‌గా ఉండటం కంటే డైరెక్ట్‌గా పార్టీలో చేరడమే బెటర్ అని వెంకట్రావు అనుచరులు ఆయనపై వత్తిడి చేస్తున్నట్లుగా తెలుస్తోంది.
అంతేగాక పార్టీ మారుతున్న వెంకట్రావు వెంట నడవాలంటే భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోగల రెండు మార్కెట్ కమిటీలు, ఐదు మండలాల అధ్యక్ష పదవులు తమకే ఇవ్వాలని బిఆర్ఎస్‌లో వెంకట్రావు గెలుపుకి కారణమైన నాయకులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కేడర్‌కి రాజకీయ ప్రయోజనాలు దక్కనపుడు పార్టీ మారడం వలన ఉపయోగంలేదని వారు వాదిస్తున్నట్లుగా సమాచారం. అయితే కేడర్ డిమాండ్స్ కాంగ్రెస్ పార్టీ తీర్చే పరిస్థితి లేదు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో భట్టి, తుమ్మల, పొంగులేటి అనుచరులు పదవుల కోసం పోటీపడుతున్నారు. కనుక వెంకట్రావు ఫాలోవర్స్‌కి

> **ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఏకైక భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పార్టీ మారడం ఖాయమైనట్లుగా ప్రచారం జరుగుతోంది. వెంకట్రావు బిఆర్ఎస్ నుంచి గెలిచినా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పొంగులేటి సహకారంతో కాంగ్రెస్‌లో చేరతారని ఎన్నికల ముందు నుంచే రాజకీయ పరిశీలకులు అంచనా వేశారు. ఇపుడు అదే జరగబోతోంది.**
> **దీంతో వెంకట్రావు పార్టీ మార్పు వార్త పెద్దగా ప్రాధాన్యతలేని అంశమైనా ఆయన వెంట బిఆర్ఎస్ నుంచి వెళ్ళేది ఎవరు ? వారికి కాంగ్రెస్ స్వాగతం పలుకుతుందా అనేది ఇక్కడ ఆసక్తికరంగా మారింది. పత్రికల్లో వస్తున్న పార్టీ మార్పు వార్తలను ఆయన ఖండించకుండానే ప్రజల అభిప్రాయం మేరకు నడుచుకుంటానని క్లారిటీ ఇచ్చారు. అదే క్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన రాజకీయ గురువు అని చెప్పడం గమనార్హం. బిఆర్ఎస్ మేడిగడ్డ టూర్, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పార్టీ సమీక్ష సమావేశానికి ఆయన హాజరుకాకపోవడం, తన రాజకీయ గురువు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరావుని వెంటబెట్టుకొని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం రాజకీయంగా చర్చనీయాంశమై పార్టీ మార్పు అనివార్యమని తేటతెల్లమవుతోంది. వెంకట్రావు కాంగ్రెస్‌లోకి జంప్ చేయబోతున్నారనే సమాచారంతోఅప్రమత్తమైన గులాబీ పార్టీ పక్షాన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆగమేఘాల మీద పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానె రామకృష్ణని పిలిపించుకొని భద్రాచలం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పటిష్టత కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లుగా తెలుస్తోంది.**

పదవుల్లో అంతగా ప్రాధాన్యత ఉండకపోవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. బయట నుంచి వచ్చేవారికి ఇప్పటికిపుడు పదవులు ఇవ్వడం కష్టమని, పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని కాంగ్రెస్ నాయకత్వం తెగేసి చెప్పినట్లుగా విశ్వసనీయ సమాచారం. దీంతో వెంకట్రావు వెంట వెళ్ళడానికి బిఆర్ఎస్ నాయకులు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది అయితే ఇప్పుడు కాకపోయినా మరికొంత కాలానికైనా వారు తన వెంటరాక తప్పదనే భావనతో వెంకట్రావు ఒంటరిగా అయినా పార్టీ మారడానికి సిద్ధమైనట్లు సమాచారం. వెంకట్రావు వేస్తున్న అడుగులను బట్టి పార్టీ నుంచి చేజారినట్లే అని బిఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే భద్రాచలం నియోజకవర్గ ముఖ్య నేతలు వెంకట్రావు వెంట వెళ్ళకుండా గులాబీ పార్టీ నాయకత్వం ముందుచూపుతో కట్టడి చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఆ చర్యల్లో భాగంగానే



అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి భద్రాచలం నియోజకవర్గ పార్టీ బాధ్యతలు చూస్తున్న తన్నీరు హరీష్‌రావు ఆగమేఘాల మీద పార్టీ భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మానె రామకృష్ణ, ఎన్నికల ముందు కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన తాళ్ళపల్లి రమేష్‌గౌడ్ వంటి నియోజకవర్గ స్థాయి ముఖ్యులను పిలిపించుకొని పార్టీ పటిష్టత కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా తెల్లం వెంట వెళ్ళేవారు ఎవరనేది ఈ ఇద్దరు నేతలను అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీలోకి రమ్మన్నా రాకుండా మొండికేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన భద్రాచలం సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యని ఎలాగైనా ఓడించాలని లక్ష్యంతో తప్పనిసరి పరిస్థితులలో బిఆర్ఎస్ నాయకత్వం తెల్లం వెంకట్రావుని తిరిగి పార్టీలోకి ఆహ్వానించి టిక్కెట్ ఇచ్చి గెలిపించుకున్నా ఆయన పొంగులేటి మనిషి అనే భయం గులాబీ నేతల్లో లేకపోలేదు. ఎమ్మెల్యేగా గెలిచినా ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటేనే ఆయన పార్టీలో ఉంటారని, లేదంటే పొంగులేటి వెంట కాంగ్రెస్‌లోకి వెళ్తారనే టాక్ ఉంది. దానికి అనుగుణంగానే ఇపుడు వెంకట్రావు అడుగులు పడుతున్నాయి.

**పొంగులేటి శపథం నెరవేరబోతాందా ?**
ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి బిఆర్ఎస్ కండువాతో ఒక్క ఎమ్మెల్యేని అసెంబ్లీ గేటు తాకనివ్వబోనని ఎన్నికల ముందు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ శపథం చేశారు. ఇప్పుడు ఆ శపథం నెరవేరబోతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒకే ఒక్కడుగా ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో పొంగులేటి శపథం మరోమారు ఉమ్మడి ఖమ్మంలో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు ఉండగా ఎనిమిది స్థానాలలో కాంగ్రెస్ ఒక స్థానంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సిపిఐ, మరొక స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. ఇపుడు ఆ ఒక్క బిఆర్ఎస్ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్‌లో చేరుతుండటంతో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున ప్రచారం చేయడానికి ఎమ్మెల్యే ఉండరు. కనుక ఉమ్మడి ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధు, ఇతర బిఆర్ఎస్ నాయకులపైనే భారం పడుతుంది. రాష్ట్రంలో అధికారం అండతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు వ్యూహాత్మకంగా వేస్తున్న రాజకీయ అడుగులు ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల గెలుపుకు దోహద పడతాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్లో చేరికపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఆయన ఈ నెల 11న సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతారా లేక టిఆర్ఎస్‌కి దూరంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి సపోర్టర్‌గా కాలం వెల్లదీస్తారా అనేది వేచి చూడాలి

## మున్సిపాలిటీల ఆదాయ, వ్యయాల నిర్వహణకు బడ్జెట్ ప్రణాళికలు రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 05, ప్రజాజ్యోతి
మున్సిపాల్టీల ఆదాయ, వ్యయాల నిర్వహణకు బడ్జెట్ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన,



పట్టణ ప్రగతి అంశాలపై మున్సిపల్ చైర్మన్లు, పట్టణ ప్రగతి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిఈలు, పారిశుధ్య అధికారులు, టిపిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపాల్టీలకు వచ్చే ఆదాయ వ్యయాలను బేరీజు వేసి ఎటువంటి పొరపాట్లుకు తావులేకుండా జాగ్రత్తగా బడ్జెట్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రూపాయి లెక్క తీయాలని చెప్పారు. బడ్జెట్ ప్రకారం అజెండా తయారు చేసి కౌన్సిల్ ఆమోదం తీసుకోవాలని పేర్కొన్నారు. బడ్జెట్ రూపకల్పన చాలా ముఖ్యమని, వాస్తవికంగా ఉండాలని, ప్రిలిమినరీ ద్వారా సమగ్ర అవగాహన వస్తుందని చెప్పారు. గత సంవత్సరం డ్రెయిన్లు, రహదారులు నిర్మాణానికి కేటాయించిన నిధులు, ఖర్చుల యొక్క నివేదికలు అందచేయాలని చెప్పారు. ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ ప్రక్రియ కొత్తగూడెంలో 72, పాల్వంచలో 81, ఇల్లందులో 96, మణుగూరులో 62 శాతం జరుగుతున్నదని, తక్కువ సేకరణ జరుగుతున్న వార్డుల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని చెప్పారు. చెత్త సేకరణలో సమస్యాత్మక ప్రాంతాల్లో ఆర్పిలను భాగస్వాములను చేయాలని చెప్పారు. వార్డుల వారిగా సేకరించిన తడి చెత్తను అక్కడే వర్మి తయారు చేయు విధంగా యూనిట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి వార్డులో వర్మి యూనిట్లు ఏర్పాటు కావాలని, ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎఫ్ఎసిపిలలో గ్రీనరీ ఉండాలని, బ్రహ్మాండంగా ఉండాలని, ఫుట్పాత్లపై పాదచారులు నడిచే పరిస్థితి లేదని, పాదచారులు వెళ్లే విధంగా ఉండాలని ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు.



డిఆర్ సిసిలో సక్సెస్ కం జెట్టింగ్ యంత్రాలు వినియోగించాలని, డిఆర్సిసిలలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. ప్లాస్టిక్ వస్తువులు కంప్రెస్ చేయడానికి హైడ్రాలిక్ బెయిలింగ్, కన్వేయర్ బెల్టులు ఏర్పాటు చేయాలని చెప్పారు. బృహత్ పల్లె పకృతి వనాల్లో డెన్స్ ప్లాంటేషన్ చేయాలని చెప్పారు. మరణించిన వ్యక్తుల అంతిమ కార్యక్రమాల నిర్వహణకు ప్రతి మున్సిపాల్టీలో గ్యాస్ ఆధారిత దహనవాటికలు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్రీడలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉన్నట్లు చెప్పారు. తద్వారా మున్సిపాల్టీలకు ఆదాయం కూడా సమకూరుతుందని చెప్పారు. రహదారులు పరిశుభ్రతకు స్వీపింగ్ యంత్రాలను వినియోగించాలని చెప్పారు. సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల అధికారులకు సూచించారు. ఇట్టి సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యల యాక్షన్ టేకెన్ రిపోర్టులను తయారు చేయాలని, తదుపరి నిర్వహించే సమావేశంలో సమీక్షించనున్నట్లు కలెక్టర్ ప్రియాంక అల వివరించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి విద్యాచందన,కొత్తగూడెం, ఇల్లందు, పాల్వంచ మరియు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ఆడిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామాను అధిక మెజార్టీతో గెలిపించాలి

**ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామ అభ్యర్థిత్వాన్ని ప్రకటించడం పట్ల హర్షం.**
**కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీపీ, పార్టీ నేతలు.**

కారేపల్లి, మార్చి5, ప్రజా జ్యోతి : బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును అధిక మెజార్టీతో కార్యకర్తలు, ప్రజలు గెలిపించాలని



సింగరేణి మండల ఎంపీపీ మాలోతు శకుంతల, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమా శంకర్ లు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో వారు విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా నామ నాగేశ్వరరావును బి ఆర్ఎస్ పార్టీ ఖమ్మం అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల మండల బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలసి హర్షం వ్యక్తం చేశారు.మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధి చెందాలంటే నామాను అధిక మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ వాదాన్ని పార్లమెంట్లో వినిపించేందుకు బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థులను విజయ పదాన నడిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.బిఆర్ఎస్ అధినేత సారథ్యంలోనే అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించారన్నారు.24 గంటల విద్యుత్ తో పాటు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో రైతుబంధు,రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టి వాటి ఫలాలను అందించారు.
సింగరేణి మండలంలో వివిధ అభివృద్ధి పనులకు గాను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు తన ఎంపీ ల్యాడ్ నిధుల నుండి 40 లక్షల రూపాయల కేటాయించారని ఎంపీపీ తెలిపారు.ఈ అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల సత్యనారాయణ,బత్తుల శ్రీనివాసరావు,మాలోతు కిషోర్,ఎండి హనీఫ్,మర్సకట్ల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో భారీ చెట్లు నరికివేత

**ఆ నరికిన కొమ్మ దుంగలు వంట చెరకుగా వినియోగం**
**పచ్చదనానికి తూట్లు..ు అపరిశు భ్రంగా పాఠశాల.**
**పట్టింపు కరువు ుపర్యవేక్షణా లోపం.**
**నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం.**

కారేపల్లి, మార్చి 5 ప్రజా జ్యోతి :
పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, వృక్షో రక్షితి రక్షితః అని ప్రభుత్వం పచ్చదనం, పరిశుభ్రత కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి, అడవులను పెంచి పోషించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, భావితరాలకు సైతం అందరికీ పరిశుభ్రమైన స్వచ్ఛమైన గాలిని అందించాలనే లక్ష్యంతో హరితహారం మొక్కలు నాటుతుంటే, ఆశ్రమ పాఠశాలలో మాత్రం ఏళ్ల తరబడి తాతలు నాటిన మహా వృక్షాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్ కలసి నరికించి, సదరు చెట్టుకొమ్మల దుంగలను వంట చెరుకుగా వినియోగిస్తున్నారు. వివరాలలోకి వెళితే.. కారేపల్లి మండలం మారుమూల ప్రాంతమైన రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో గత కొంతకాలంగా పాఠశాల ఆవరణలోని మహావృక్షాలను నరికించి, ఆదివారం సెలవు దినం కావడంతో విద్యార్థులచే ఆ చెట్టు కొమ్మలను వంటగది వద్దకు మోపించి, ఆ దుంగలను వంట చెరుకుగా వినియోగిస్తున్నారని పాఠశాల విద్యార్థులే చెప్పడం గమనార్హం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వంటకు చెరకు వినియోగించకుండా గ్యాస్ వినియోగించాలని నిబంధన ఉన్నా, ఆ నిబంధనను తుంగలో తొక్కి, వంటకు చెరకు వినియోగిస్తుండడంతో పక్కనే ఉన్న గదిలో పొగకు విద్యార్థులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మండల కేంద్రానికి పాఠశాల దూరంగా ఉండడం, అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో అక్కడ ఏం జరుగుతుందో బయట ప్రపంచానికి తెలిసే అవకాశంలేదు. ఇది ఇలా ఉండగా ఆశ్రమ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు బోర్ నీటిని ఆశ్రయిస్తున్నారు. తోటి ఉపాధ్యాయుల తీర్మానం లేకుండా, అధికారుల అనుమతి తీసుకోకుండా విద్యార్థులకు ఆహ్లాదకరమైన నీడనిచ్చే ఆవరణలో ఉన్న ఏళ్ల నాటి చెట్లను నరకడం ఎంతవరకు సబబని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి, పాఠశాలను సందర్శించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఆశ్రమ పాఠశాలలో శుచి ,శుభ్రత పూర్తిగా లోపించాయి. టాయిలెట్స్ అస్తవ్యస్తంగా, అపరిశుభ్రంగా ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. టాయిలెట్స్ పక్కనే



భోజనశాల ఉండడం, విద్యార్థులు బస చేసే గదులు సైతం శుభ్రత లోపించడంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఎంతో ఉంది. అధికారుల పర్యవేక్షణలోపమే అన్ని సమస్యలకు మూల కారణంగా ఈ పాఠశాల దర్శనమిస్తోంది. విద్యార్థులు పడుకునే బల్లాలు సైతం సరిగా లేకపోవడం తో డైనింగ్ బల్లాలపై పడుకునే దుస్థితి ఏర్పడింది. వీటిపై ప్రధానోపాధ్యాయుడిని వివరణ కోరే ప్రయత్నం చేయగా, ఫోన్ లిఫ్ట్ చేయలేదు. మంగళవారం హెడ్మాస్టర్ సెలవు పెట్టినా.. ఇన్చార్జి బాధ్యులను నియమించకపోవడం అంటే వీరి నిర్లక్ష్యం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయమై వార్డెన్ ను సైతం వివరణ కోరడానికి ప్రయత్నించగా.. ఆయన సైతం ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం. ఏది ఏమైనా ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి, పేద విద్యార్థులకు ఉన్నతమైన, నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో పాఠశాలల భవనాలు నిర్మించి, సౌకర్యాలు కల్పిస్తున్నా, ఇలాంటి వారి అలాంటి పనుల వల్ల, ఆ ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పడి, నీరుగారుతున్నాయనే చెప్పొచ్చు. ఏది ఏమైనా ఉన్నతాధికారులు అన్ని రకాలుగా విచారణలు చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకొని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## కాళేశ్వరంపై కేసీఆర్‌ను
# బద్నాంచేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ మీద బురద జల్లాలని చూస్తున్నారని విరుచుకుపడ్డారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్





కరీంగనర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. మతం పేరుతో ఓట్లు అడగడం తప్ప కరీంనగర్‌కు ఆయన ఏం చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే సిరిసిల్లలో ఉన్న మహేందర్ రెడ్డి వరకు అందరూ దగుల్బాజీలు, సన్నాసులు, చేతకాని వెధవలు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంటరీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో మంజూరైన రూ. 14 కోట్ల రోడ్డు రద్దు చేయడం కాదు.. నీకు దమ్ముంటే, చేతనైతే ప్రజల మనసు గెలుచుకోవాలి. దుబ్బాక నుంచి ముస్తాబాద్ వరకు తాను రెండు లేన్ల రోడ్డు మంజూరు చేశాను. నీకు చేతనైతే ఆ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా మార్చి ప్రజల మనసును గెలుచుకోవాలి. తన మీద కోపంతో సిరిసిల్ల నేతన్నల కొంప పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేశారు. కేసీఆర్ మీద కోపంతో చిల్లర రాజకీయం కోసం కాళేశ్వరం వేస్ట్ అంటున్నారు. రైతులకు నీళ్లు ఇవ్వొద్దు.. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతో దివాళా, దగుల్బాజీ రాజకీయం చేస్తోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదు.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని పనులను రద్దు చేస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు, నేతన్నలను ఆదుకున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయలేదు.. రైతుబంధు వేయలేదు. ఎల్ఆర్ఎస్‌పై రేపు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయాలి. బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలపై కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. డిసెంబర్ 9న అన్ని హామీలు నెరవేరుస్తామని రేవంత్ మాట తప్పారు. బీఆర్ఎస్ కేవలం 4 లక్షల ఓట్ల తేడాతోనే ఓడిపోయింది. కరీంనగర్‌కు బండి సంజయ్ చేసిందేమీ లేదు. మతం పేరుతో ఓట్లు అడగడం తప్ప సంజయ్ చేసిందేమీ లేదు. అయోధ్య పేరు మీద ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ నెల 12వ తేదీన కరీంనగర్‌లో కదన భేరి బహిరంగ సభ నిర్వహిస్తాం అని కేటీఆర్ తెలిపారు.

# హైదరాబాద్ సాలార్‌జంగ్ మ్యూజియంలో "ది కాటేజ్"

### ఎంపోరియంను ప్రారంభించిన కేంద్ర జౌళి రైల్వే శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్

### హైదరాబాద్ కళలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు కి కృషి జర గాలని ఆకాంక్ష

హైదరాబాద్, మార్చి 5:



"ది కాటేజ్"గా ప్రసిద్ధి చెందిన కాటేజ్ ఎంపోరియంను సోమ వారం హైదరాబాద్ లోని సాలార్‌జంగ్ మ్యూజియంలో కేంద్ర జౌళి రైల్వే శాఖ సహాయమంత్రి దర్శన జర్దోష్ ప్రారంభించారు.

ఈ ప్రారంభోత్సవం అనంతరం దర్శన జర్దోష్ మీడియాతో మా ట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ సాధన కోసం జరుగుతున్న వోక ల్ ఫర్ లోకల్ కృషిలో భాగంగా హైదరాబాద్ సాలార్‌జంగ్ మ్యూజియంలో "ది కాటేజ్" ఎంపోరియంను ప్రారంభించి నట్టు తెలిపారు. జౌళి మంత్రి త్వశాఖ పరిధిలో పనిచేస్తున్న సెంట్రల్ కాటేజ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అమలు చేస్తు న్నపథకాల ప్రయోజనాలు పొం దడానికి



తెలంగాణ రాష్ట్రంలో ని కుటీర పరిశ్రమల రంగం ముందుకురావాలని మంత్రి కోరారు. తెలంగాణకు చెందిన కళాకారులు, హస్తకళాకారులు తమ చేతివృత్తుల గుర్తింపు కా ర్డులను పొందేందుకు చర్యలు తీసుకోవాలని, సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సిసిఐసి) అధికారులను ఆమె ఆదేశించా రు. సమర్థవంతమైన, ఆచరణీ యమైన మార్కెటింగ్ ప్లాట్‌ఫార మ్‌ను అందించడం ద్వారా హై దరాబాద్ హస్తకళలలు, చేనేత రంగానికి అంతర్జాతీయ గుర్తింపు రావడానికి కృషి చేస్తామని మంత్రి దర్శన జర్దోష్ తెలిపారు. సరైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించి ప్రపంచవ్యాప్తంగా తె లంగాణ హస్త కళాకారుల ప్రతిభ తెలిసేలా చేయాలన్నారు. విలువైన,విభిన్నమైన భారత హస్త కళలను ప్రోత్సహించడా నికి సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియం అనేక చర్యలు తీసుకుంటోందని ఆమె అన్నారు. ప్రతిభను ప్రదర్శించడానికి, ఉ త్పత్తులకు తగిన ప్రోత్సాహం అందిస్తూ హస్తకళాకారులకు జీవనోపాధి కల్పిస్తున్న సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియం ఆత్మ నిర్భర్ భారత్‌ను రూపొం దించడానికి కృషి చేస్తుందన్నా రు. ఈ సందర్భంగా సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మేనే జింగ్ డైరెక్టర్ మనోజ్ లాల్ మా ట్లాడుతూ భారతదేశం నలు మూలల నుండి వివిధ ఉత్ప త్తుల విభాగాల నుండి 7000 రకాల ఉత్పత్తులు ప్రదర్శించడా నికి దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహిస్తుందని తెలిపారు. కుటీర పరిశ్రమలకు విస్తృత అవకాశాలు కల్పించడానికి, సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిరం తరం కొత్త విక్రేతలను నమోదు చేసుకుంటుందని ఆయన తెలి పారు. తమ ఉత్పత్తులను మా ర్కెటింగ్ చేయాలనే ఆసక్తి ఉన్న వారు తమను తాము సరఫరా దారులుగా చేర్చుకోవడానికి %షిష్.ష్ట్రవఎశ్రీఖస్త్రవ.ఱఅ% వెబ్‌సై ట్‌ను సందర్శించవచ్చని ఆయ న తెలిపారు.

ఆకర్షణీయంగా ఏర్పాటైన ఈ ప్రత్యేకమైన విక్ర యాల దుకాణం భారతదేశ కళలను ప్రదర్శిస్తున్నారు. కాటేజ్ ఎంపోరియం ప్రపంచంలోని వివిధ సంస్కృతులకు చెందిన కళలు, కళాఖండాలు, పురాత న వస్తువులను ప్రముఖంగా ప్రదర్శిస్తున్నారు.

శాలువలు, చీరలు, పురుషుల దుస్తులు, ఉపకరణాలు, ఇత్తడి వస్తువు లు, లోహపు వస్తువులు, పెయింటింగ్‌లు, సాంప్రదాయ భా రతీయ హస్తకళలు, కళాకృతు లు, టీ , మూలికా ఉత్పత్తులు, నగలు, ఉపకరణాలు వంటి అ నేక రకాల వస్తువులను "ది కాటేజ్" ఎంపోరియం అంది స్తుం ది.

## పర్వతగిరి మందలం మోత్య తండాలో విషాదం

మొదటిపేజీ తరువాయి..

స్థలిలోనే చనిపోగా... మరో ముగ్గురు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయారు. విద్యుత్ షాక్ తర్వాత ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని వరంగల్ ఎంజీఎం



ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ వారు ప్రాణాలు వదిలేశారు. విద్యుత్ షాక్‌తో చనిపోయిన వారు గట్టికల్లు జగన్నాథ, పెల్లి దేవేందర్, తొర్రూరు మండలం జమస్తన్ పురం తండాకు చెందిన అనిల్ గా గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన భూక్య చిన్ను అనే నాలుగేళ్ల బాలుడు వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతున్నారు. ఆ బాలుడి పరిస్థితి విషమంగా ఉంది. దుర్గమ్మ పండుగ కోసం డెకరేషన్ చేస్తుండగా ప్రమాదం జరిగింది. దీంతో ఆ గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బిజెపిలో మల్కాజిగిరి
# సీటు చిచ్చు

మొదటిపేజీ తరువాయి..

కలకలం రేగింది. 'మల్కాజిగిరిలో నా కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు.. త్వరలోనే అనుచరులు, కార్యకర్తలను వ్యక్తిగతంగా కలుస్తా, అపై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా' అని ఆయన ట్వీట్ చేశారు. మల్కాజిగిరి టికెట్ కోసం బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ఎం.కొమురయ్య, సీనియర్ నాయకులు చాడ సురేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, తూళ్ల వీరేందర్‌గౌడ్, మల్లారెడ్డి, పన్నాల హరీష్ రెడ్డి, సామ రంగారెడ్డి ప్రయత్నాలు చేశారు. గత లోక్‌సభ ఎన్నికలో ఇక్కడి నుంచి మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్‌రావు పోటీ చేశారు. ఈ సారి పోటీకి ఆయన ఆసక్తి చూపలేదు. మల్కాజిగిరి టికెట్ తనకే ఇస్తానని అధిష్టానం హామీ ఇవ్వడంతో మురళీధర్‌రావు నియోజకవర్గం లో అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రచారం చేసుకుంటున్నారు. ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ కోసం ప్రత్యేకంగా



కార్యాలయం ఏర్పాటుచేశారు. చాయ్‌పే చర్చ కార్యక్రమాలతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించారు. డిజిటల్ హిందూ కార్యక్రమాలను నిర్వహించారు. ఫిర్ ఏక్ బార్ మోదీ పేరుతో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. టికెట్ ఖరారు చేసే రోజు కూడా మూసాపేటలో అభిమానులు, అనుచరులతో సమావేశం నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న వారికి టికెట్ ఇవ్వడం లేదంటూ సోషల్ మీడియాలో కార్యకర్తలు, అనుచరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టికెట్ ఆశించి భంగపడ్డ సీనియర్ నాయకులు ఎన్నికల్లో అభ్యర్థికి సహకరించకూడదని నిర్ణయించినట్టు సమాచారం. ఈ మేరకు వారు ఇటీవల ఓ సమావేశం నిర్వహించినట్టు తెలిసింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని విరించి ఆస్పత్రి చైర్మన్, లతా మా ఫౌండేషన్ చైర్‌పర్సన్ మాధవీలతకు కేటాయించడంతో కొంతమంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకులను కాదని, ఇతరులకు టికెట్ ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థానం నుంచి గతంలో రెండుసార్లు పోటీ చేసిన భగవంత్‌రావు, మాజీ డిప్యూటీ మేయర్ సుభా?షచందర్‌జీ, పొన్న వెంకటరమణ, రూప్‌రాజ్ టికెట్ ఆశించారు. ఈసారి టికెట్ భగవంత్‌రావు, సుభాష్ చందర్‌జీలో ఎవరికో ఒకరికి ఇస్తారని ఊహించారు. చివరకు మాధవీలతకు కేటాయించారు. మాధవీలత ఎంపికపై ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా అసంతృప్తిగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. రాజాసింగ్ హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.

## గొర్రెలు, చేపల పంపిణీ పథకాల్లో అక్రమాలపై
# సీఎం సీరియస్

మొదటిపేజీ తరువాయి..

అధికారులతో ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలు, ఇటీవల ఈ పథకంలో జరిగిన భారీ అవినీతిని కాగ్ తమ నివేదికలో వేలెత్తి చూపిన విషయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఇటీవల గొర్రెల పంపిణీకి సంబంధించిన నిధులను బినామీ పేర్లతో కొందరు ఉద్యోగులు సొంత ఖాతాలకు మళ్లించుకున్న కేసులో ఏసీబీ దర్యాప్తు



గుర్తు చేస్తూ.. అదులో శాఖాపరంగా వివరాలేమీ సేకరించలేదా.. అని ఆరా తీశారు. 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో మొదటి విడతకు రూ. 3955 కోట్ల రుణం ఇచ్చిన చేసిన నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రెండో విడతకు ఎందుకు రుణం ఇవ్వటం నిలిపి వేసిందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. అప్పటికే ఈ పథకంపై కాగ్ వివిధ అభ్యంతరాలు లేవనెత్తడం, అవకతవకలను గుర్తించిందని, తదితర కారణాలతో ఎన్సీడీసీ రుణం ఇవ్వలేదని అధికారులు సమాధానమిచ్చారు. ఇప్పటికే తమ వాటా కింద 25 శాతం డీడీలు చెల్లించిన అందజేసిన లబ్ధిదారులకు ఎందుకు గొర్రెలను పంపిణీ చేయలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. రెండో విడతలో 85488 మంది ఇప్పటికే తమ వాటా కింద 25 శాతం డబ్బు చెల్లించారని, దాదాపు రూ. 430 కోట్లు జిల్లా కలెక్టర్ల ఖాతాల్లోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. మరో 2,20,792 మంది లబ్ధిదారులు ఇంకా డబ్బులు కట్టలేదని చెప్పారు. ఈ పథకం అమలు జరిగిన తీరుపై రకరకాల అనుమానాలున్నాయని, దీంతో పాటు చేపల పెంపకానికి సంబంధించి ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణకు ఆదేశాలు జారీ చేశారు. పాడి రైతులకు ప్రభుత్వం ఇచ్చే ఒక్కో లీటర్పై ఇచ్చే రూ.4 ప్రోత్సాహకం మూడేండ్లుగా ఇవ్వటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు. దాదాపు రూ.203 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని చెప్పారు. స్పందించిన ముఖ్యమంత్రి ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాన్ని క్రమం తప్పకుండా విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు జరిగేలా చూడాలని చెప్పారు. ప్రతి మండలంలో వెటర్నరీ హాస్పిటల్ తప్పకుండా ఉండాలని, 91 కొత్త మండలాల్లోనూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మొబైల్ వెటర్నరీ క్లినిక్ సేవలను కొనసాగించాలని, అందుకు అవసరమైన టెండర్లను వెంటనే పిలవాలని చెప్పారు. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టీఎస్పీఎస్సీ చేపట్టిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల నియామకాల్లో ఈ విభాగంలో ఏళ్లకేళ్లుగా పని చేస్తున్న వారికి వెయిటేజీ ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలించాలని, వైద్యారోగ్య శాఖలో అమలైన వెయిటేజీ విధానాన్ని ఈ విభాగంలోనూ వర్తించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి స్పెషల్ సీఎస్ ఆధర్ సిన్హా, డెయిరీ డైరెక్టర్ లక్ష్మి, ఫిషరీస్ డైరెక్టర్ గోపి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి"..
## ఇజ్రాయిల్‌లో ఉంటున్న భారతీయులకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ,మార్చి5: ఇజ్రాయిల్-హమాస్ పోరు నేపథ్యంలో భారత ప్రభుత్వం ఇజ్రాయిల్‌లో ఉంటున్న భారతీయులకు మంగళవారం కీలక సూచనలను జారీ చేసింది. క్షిపణి దాడిలో భారతీయులు మరణించిన తర్వాత, ఈ ఆదేశాలు జారీ చేసింది. " ప్రస్తుతం భద్రతా పరిస్థితులు, స్థానిక భద్రతా సలహాల దృష్ట్యా దక్షిణ సరిహద్దు ప్రాంతాల్లో పనిచేసే, సందర్శించే వారు ఇజ్రాయిల్ లోని సురక్షిత ప్రాంతాలకు మకాం మార్చాలని సూచించారు. రాయబార కార్యాలయం వారితో టచ్‌లో ఉంది. ఇజ్రాయిల్ అధికారులు మా పౌరులందరికీ భద్రత కల్పించాలి" అని భారత రాయబార కార్యాలయం ఎక్స్ ద్వారా పేర్కొంది. పోస్టులో ఎంబసీ సాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్లు, ఈమెయిల్ అడ్రస్ షేర్ చేసింది. ఎంబసీ తన పోస్ట్‌లో ఇజ్రాయెల్ జనాభా మరియు ఇమ్మిగ్రేషన్ అథారిటీ యొక్క హాట్‌లైన్ నంబర్‌ను కూడా షేర్ చేసింది. క్షిపణి దాడిలో భారతీయులు మరణించిన తర్వాత ఇండియా ఈ సూచనలను జారీ చేసింది. లెబనాన్ నుంచి ప్రయోగించిన యాంటీ ట్యాంక్ మిస్సైల్ ఇజ్రాయిల్ ఉత్తర సరిహద్దు ప్రాంతాన్ని తాకింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా.. ఇద్దరు గాయపడ్డారు. ముగ్గురు కూడా కేరళ రాష్ట్రానికి చెందిన వారు. చనిపోయిన వ్యక్తిని కేరళలోని కొల్లం జిల్లాకు చెందిన 31 ఏళ్ల పాట్ నిబిన్ మాక్స్‌వెల్‌గా గుర్తించారు. మాక్స్‌వెల్ రెండు నెలల క్రితమే ఇజ్రాయెల్‌కు వచ్చి, అక్కడి వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్నట్లు సమాచారం. గాయపడిన ఇద్దరు భారతీయులను బుష్ జోసెఫ్ జార్జ్ మరియు పాల్ మెల్విన్‌లుగా గుర్తించారు. పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై దాడి చేసి, 1200 మందిని చంపడంతో పాటు 240 మందిని బందీలుగా పట్టుకుని గాజాలోకి తీసుకెళ్లింది. అప్పటి నుంచి ఇజ్రాయిల్ గాజాస్ట్రిప్, వెస్ట్ బ్యాంకులపై దాడులు నిర్వహిస్తోంది. మరోవైపు లెబనాన్ లోని హిజ్బుల్లా గ్రూప్ హమాస్‌కి మద్దతుగా ఇజ్రాయిల్ ఉత్తర ప్రాంతంపై దాడులు చేస్తోంది.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi